quicktodaynews.com

RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY DAILY దినపత్రిక

## విలేకరులు కావలెను

పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన క్విక్ టుడే తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాలకు స్టాప్ రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన వారికి మాత్రమే ప్రాధాన్యం.

తగిన గౌరవ వేతనం ఇవ్వబడును.

వివరాలకు వెంటనే సంప్రదించగలరు 8886460073 8125972476

www.quicktodaynews.com క్విక్ టుడే తెలుగు దినపత్రిక

EDITOR : GILLALA BUCHI REDDY | మల్కాజిగిరి | సంపుటి : 1 సంచిక : 233 | బుధవారం, మే 15 2024 | వెల : 3 రూ/.. | పేజీలు - 8

## వారణాసిలో మోడీ నామినేషన్

- వరుసగా మూడోసారి ఇక్కడినుంచే పోటీ
- కేంద్రమంత్రులు రాజ్‌నాథ్, అమిత్ షా, సిఎం యోగి
- ఎన్డిఎ నుంచి చంద్రబాబు, పవన్ కళ్యాణ్ హాజరు



**వారణాసి,మే14(క్విక్ టుడే ) :**సార్వత్రిక ఎన్నికల పోరులో భాగంగా ప్రధాని మోదీ మంగళవారం తన సిటింగ్ నియోజకవర్గం వారణాసి నుంచి నామినేషన్ వేశారు. కీలక ఎన్డీఏ నేతలు వెంట రాగా.. ఉదయం జిల్లా మెజిస్ట్రేట్ కార్యాల యంలో నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఈ స్థానం నుంచి ప్రధా ని వరుసగా మూడోసారి పోటీ చేస్తున్న సంగతి తెలిసిందే. నామినేషన్ కార్యక్రమంలో పలు వురు ఎన్డీఏ నేతలు పాల్గొన్నారు. భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్రమంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ తదితరులు మోదీ వెంట రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి వచ్చారు. దీనికి ముందు కాశీలోని దశాశ్వమేధ ఘాట్ వద్ద ప్రధాని పూజలు నిర్వహించారు. అక్కడే క్రూజ్ షిప్‌లో పర్యటించారు. కాలభైరవ ఆలయంలో పూజల్లో పాల్గొన్నారు. సోమవారం సాయంత్రం యోగితో కలిసి మోదీ.. ఆరు కిలోమీటర్ల మేర భారీ రోడ్‌షో నిర్వహించిన సంగతి తెలిసిందే.



మిగతా 4లో...

## 13 ఎంపి స్థానాలు గెలవబోతున్నాం

- కంటోన్మెంట్‌లో 20 వేల మెజార్టీ సాధిస్తున్నాం
- బిజెపికి 210 సీట్లు కూడా దాటబోవు
- మీడియాతో సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,మే14(క్విక్ టుడే ) :** లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి 13 ఎంపీ సీట్లు వస్తాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికలు ముగిశాయని... ఇక తన దృష్టి అంతా పరిపాలన పైనే అని తెలిపారు. బీఆర్ఎస్ ఎలక్షన్ ఎలా చేసిందనే దానిని బట్టి రిజల్ట్ ఉంటుందని చెప్పుకొచ్చారు. మంగళవారం మీడియాతో చిట్‌చాట్ చేశారు.ఎవరి ఓట్లు నేతలు తీసుకుంటే ఎలక్షన్ అంచనా వేయొచ్చని అన్నారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ 20 వేల మెజార్టీతో గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు.



బీజేపీకి లోక్‌సభ ఎన్నికల్లో దేశం మొత్తం మీద 210 ఎంపీ సీట్లు కూడా దాటేలా లేదన్నారు. తెలంగాణలో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో 9 నుంచి 13 ఎంపీ స్థానాలు గెలుస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. పోలింగ్ సరళిపై మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. సికింద్రాబాద్‌లో గతం కంటే పోలింగ్ మెరుగైందని, కాంగ్రెస్ అభ్యర్థికి కనీసం 20వేల మెజార్టీ వస్తుందన్నారు. ఆరేడు స్థానాల్లో భారాసకు డిపాజిట్లు కూడా రావు. మెదక్‌లో భాజపా మూడో స్థానంలోకి వెళ్లింది. ఏ పార్టీకి ఆ పార్టీ పనిచేసి ఉంటే అంచనా వేయడం సులువు. భారాస మిగతా 4లో...



## స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద మూడంచెల భద్రత

- ఇవిఎంలను చేర్చి సీలు వేసిన అధికారులు

**హైదరాబాద్,మే14(క్విక్ టుడే ) :** తెలంగాణ వ్యాప్తంగా ఇవిఎలంను ఆయా కేంద్రాల్లోని స్ట్రాంగ్ రూములకు చేర్చారు. భద్రతా బలగాల సమక్షంలో వీటిని ఆయా కేంద్రాలకు చేర్చారు. సిసి కెమరాలను ఇప్పటికే అమర్చారు. స్ట్రాంగ్ రూమ్స్ వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు. ఈవీఎం, వీవీ ప్యాట్ల స్ట్రాంగ్ రూమ్ వద్ద కేంద్ర బలగాలు మోహరించారు. ఆయా స్ట్రాంగ్ రూముల వద్ద మూడంచెల భద్రత ఏర్పాటు చేశారు.

మిగతా 4లో...

## కాశీతో నా అనుబంధం ప్రత్యేకం

**ఎమోసనల్ వీడియో పోస్ట్ చేసిన మోడీ**

**వారనాసి,మే14(క్విక్ టుడే ) :** దేశవ్యాప్తంగా లోక్‌సభ ఎన్నికల వేడి కొనసాగుతున్న క్రమంలో సోమవారం 4వ దశ ఎన్నికలు ముగిసాయి. సార్వత్రిక ఎన్నికల్లో భాగం మరో కీలక ఘట్టానికి తెర లేచింది. మంగళవారం ప్రధాని నరేంద్ర మోదీ వారణాశిలో నామినేషన్ వేసారు. ఈ కార్యక్రమానికి ప్రధాని మోదీ ఎన్డీఏ కూటమిలోని పార్టీల అధినేతలకు ఆహ్వానం అందించారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు కూడా ఈ కార్యక్రమాని హాజరయ్యారు. మరికొన్ని గంటల్లో నామినేషన్ దాఖలు చేయనున్న క్రమంలో ప్రధాని మోదీ ట్విట్టర్ వేదికగా ఓ ఆసక్తికర వీడియోను పోస్ట్ చేశారు. వారణాసితో తనకు ఉన్న అనుబంధం గురించి వివరిస్తూ వీడియోను దేశ ప్రజలతో

మిగతా 4లో...

## కవితకు మరోమారు నిరాశ

- 20వ తేదీ వరకు కస్టడీ పొడిగింపు



**న్యూఢిల్లీ,మే14(క్విక్ టుడే ) :** ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో బెయిల్ ఆశించిన బీఆర్ ఎల్సీ కవితకు మరోసారి నిరాశే ఎదురైంది. ఆమె బియిల్ ఇవ్వని కోర్టు కస్టడీని మాత్రం పొడగించింది. మంగళవారంతో జుడీషియల్ కస్టడీ ముగిసినప్పటికీ మే 20 వ తేదీ వరకు పొడగిస్తూ ఢిల్లీలోని సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం రౌస్ అవెన్యూ కోర్టు నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు మంగళవారం కీలక విచారణ జరిగింది. కవితకు మరో 14 రోజుల పాటు

మిగతా 4లో...



## సొంత ఇల్లు.. కారు లేని మోడీ

- రూ.3.02 కోట్ల విలువైన ఆస్తులు
- అఫిడవిట్‌లో ప్రకటించిన ప్రధాని

**న్యూఢిల్లీ,మే14(క్విక్ టుడే ) :** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తనకున్న ఆస్తుల వివరాలను వెల్లడించారు. రూ.3.02 కోట్ల విలువైన ఆస్తులు ఉన్నాయని ప్రకటించారు.

మిగతా 4లో...

## ప్రాంతీయ పార్టీలదే ఇక హవా

- బిఆర్ఎస్, వైకాపాలు కీలక భూమిక పోషిస్తాయి
- కాంగ్రెస్, బిజెపిలను ప్రజలు తిరస్కరించారు
- బిఆర్ఎస్ కార్యకర్తలు కష్టపడి పనిచేశారు
- కెసిఆర్ బస్సుయాత్రతో అనుకూలంగా పరిస్థితులు
- మీడియా సమావేశంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం



**రాజన్న సిరిసిల్ల,మే14(క్విక్ టుడే ) :** పార్లమెంట్ ఎన్నికల తర్వాత ఈ దేశంలో ప్రాంతీయ పార్టీలే హవా కొనసాగించబోతున్నాయని బీఆర్ఎస్ వర్కి ంగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. ఇండియా, ఎన్డీఏ కూటమిలకు స్పష్టమైన మెజార్టీ వచ్చే పరిస్థితి లేదని కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. ఇండియా, ఎన్డీఏ కూటమిలో లేని పార్టీలు.. బీఆర్ఎస్, వైఎస్సార్‌సీపీ, బీజూ జనతాదళ్ లాంటి ప్రాంతీయ శక్తులే కేంద్రంలో నిర్ణయాత్మక పాత్ర పోషిస్తాయన్నారు. ఇకపోతే ఐదు నెలలు కాంగ్రెస్ ప్రభుత్వం టైం పాస్‌గా నడిపింది. ప్రజల సమస్యల పట్ల అవగాహన లేకుండా.. అన్ని చిల్లరమల్లర అంశాలు తీసుకుని మేడిగడ్డ, శ్వేతపత్రాలు, ఫోన్ ట్యాపింగ్ వంటి అంశాలపై ఫోకస్ చేసి ప్రజల దృష్టి మరల్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం యత్నించిందని కేటీఆర్ మండిపడ్డారు. పార్లమెంట్ ఎన్నికల్లో గులాబీ సైనికులు అద్భుతమైన పోరాట పటిమ ప్రదర్శించారు. మిగతా 4లో...

## రాగల మూడు రోజుల్లో తెలంగాణలో తేలికపాటి వర్షాలు

- హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి



**హైదరాబాద్,మే14(క్విక్ టుడే ) :** తెలంగాణలో రాగల మూడు రోజుల పాటు కొన్ని జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. మంగళవారం, బుధవారం కొన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30 నుంచి 40 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీస్తాయని పేర్కొంది. గురువారం ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 40 నుంచి 50 కి.మీ వేగంతో ఈదురు గాలులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడిం చింది. పశ్చిమ విదర్భ దాని పరిసర ప్రాంతాల్లో సముద్ర మట్టానికి 0.9 కి.మీ

మిగతా 4లో...

## ప్రసంగాలతో జాగ్రత్త

- అగ్రనేతలకు ఇసి హెచ్చరిక




**న్యూఢిల్లీ,మే14(క్విక్ టుడే ) :** దేశంలో లోక్‌సభ ఎన్నికల సందడి కొనసాగుతోంది. మొత్తం ఏడు విడతల పోలింగ్‌లో ఇప్పటివరకు నాలుగు విడతలు ముగిశాయి. మరోవైపు.. ప్రచారంలో భాగంగా ప్రధాన పార్టీలు తమదైన విమర్శనాస్త్రాలతో ప్రత్యర్థులపై విరుచుకుపడుతున్నాయి. ఈ క్రమంలోనే ప్రచార ఉపన్యాసాల విషయంలో అగ్ర నేతలకు

మిగతా 4లో...

# పీర్జాదిగూడ పెద్దచెరువు కబ్జా

- చెరువులను మింగుతున్న అక్రమార్కులు
- హైకోర్టు ఆదేశాలతో కూడా ఆగని కబ్జాలు
- గతంలో ఎఫ్టీఎల్ లో నిర్మించిన అక్రమ నిర్మాణల కూల్చివేత
- ఎన్నికల విధుల్లో అధికారులు.. చెరువులో చకచక కొనసాగిన అక్రమ నిర్మాణాలు
- అధికార పార్టీ అండతో చెరువును మింగేసిన ప్రజా ప్రతినిధులు, నాయకులు
- పట్టించుకోని ఇరిగేషన్, రెవిన్యూ అధికారులు





**పీర్జాదిగూడ, క్విక్ టుడే న్యూస్ :** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పెద్ద చెరువు ఇరిగేషన్, రెవెన్యూ అధికారుల పర్యవేక్షణ లోపంతో చెరువు ఏఫ్టిఎల్, బఫర్ జోన్ భూమిలో అక్రమ నిర్మాణాలు జోరుగా కొనసాగుతున్నాయి. సహజ నీటి వనరుల ఆక్రమణల వల్లే పీర్జాదిగూడ ప్రజలు బీభత్సమైన వరదల్లో చిక్కుకొవడానికి సాక్షంగా నిలిచారు. వరదల సమయంలో చెరువు సమీపంలో ప్రజలు చిక్కుకొని బిక్కుబిక్కు మంటూ గడిపిన క్షణాలను నేటికీ మర్చిపోలేక పోతున్నారు. అధికారుల ఉదాసీనత, ప్రజా ప్రతినిధులు, నాయకుల స్వార్థం వెరిసి రోజుకింత కుచించుకుపోతుంది. చెరువులను రక్షించాల్సిన వారే భక్షనకు అధ్యం పోస్తుంటే ఇలాంటి కబ్జాలు, అక్రమ నిర్మాణాలు పునరావృత్తం అవుతూనే ఉంటాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. 26వ డివిజన్ శంకర్ నగర్ లో గతంలో చెరువు ఏఫ్టిఎల్ పరిధిలో అక్రమ నిర్మాణాలను చేపడుతున్నట్లు స్థానికులు, ప్రజా సంఘాలు, అధికారులకు ఫిర్యాదులు చేయడంతో స్పందించిన ఇరిగేషన్ అధికారులు అక్రమ నిర్మాణాలను కూల్చారు. గతంలో ఇదే పెద్ద చెరువు భూమిలో కబ్జాలకు పాల్పడుతున్నట్లు తెలవడంతో వారిపై గతంలో కేసు కూడా నమోదు చేసారు. అటు తరువాత ఎలాంటి చర్యలు చేపట్టక పోవడంతో అక్రమార్కులు ప్రజా ప్రతినిధుల అండతో బరితెగిస్తున్నారు. అధికారపార్టీ ఉన్నాం తమకేంటి భయం అన్నట్లు ఎలాంటి జంకు బొంకు లేకుండా చెరువులను చేరబట్టెందుకు విజృంభిస్తున్నారు. రాత్రి సమయంలో మట్టి పోయిస్తూ అడ్డగోలుగా కబ్జా చేస్తూ ఇల్లు కట్టిస్తూ అమ్ముకొని సొమ్ము చేసుకుంతున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.చెరువు శిఖం భూమి,చెరువు భూమిలో నిర్మాణాలు చేపట్టి విక్రయిస్తున్నా ఇరిగేషన్, రెవిన్యూ, మున్సిపల్ అధికారులు తమకేమి పట్టనట్టు వ్యవహారిస్తుండటంతో స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విలేజ్ నక్ష ప్రకారం పెద్ద చెరువు విస్తీర్ణం 34.11 ఎకరాలు ఉండగా ప్రస్తుతం అక్రమార్కుల వల్ల సగం చెరువు మిగిలిందని ఇప్పటికి చర్యలు చేపట్టక పొతే ఉన్న చెరువు కూడా మిగలదంటూ అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వం తీరుపై దుమ్మెత్తి పోస్తున్నారు. గత ప్రభుత్వంలో పీర్జాదిగూడ పెద్ద చెరువు సుమారు రూ.15 కోట్లతో రిటర్నింగ్ వాల్, ఆహ్లాధాకరమైన వాతావరణంతో సుందరంగా తీర్చిదిద్ది మినీ ట్యాంక్ బండ్ మాదిరి అభివృద్ధి చేస్తే ప్రస్తుతం ప్రభుత్వం మారడంతో అధికార పార్టీ అండతో సహజ వనరులను దోచుకోవడానికి కొందరు అధికార పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు తెరలేపడం సర్వత్రా విమర్శలకు తావిస్తుంది. హైకోర్టు నివేదిక సమర్పించిన అధికారుల బృందం..రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో చెరువులు కుంటలు నాలాల కబ్జాలపై రాష్ట్ర హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేస్తూ వాటి సంరక్షణ,అభివృద్ధి, పురోగతిపై అధ్యాయనానికి డిప్యూటీ



సొలిసిటర్ జనరల్ ఆఫ్ ఇండియా గాడి ప్రవీణ్ కుమార్ మరియు రెవెన్యూ ప్రభుత్వ ప్లీడర్ టి శ్రీకాంత్ రెడ్డి నేతృత్వం లోని కమిటీ సభ్యుల బృందంతో కూడిన కమిటీని నియమించింది. ఈ క్రమంలోనే ఈ బృందం అన్ని ప్రాంతాలతో పాటు పీర్జాదిగూడ పెద్ద చెరువు సందర్శించి క్షేత్ర స్థాయిలో పరిశీలించి పెద్ద చెరువు సుందరీకరణ పై హర్షం వ్యక్తం చేస్తూ చెరువు యొక్క విస్తీర్ణం, ఆక్రమణలపై వివరాలు సేకరించి నివేదికను న్యాయస్థానానికి సమర్పించింది. అధికారుల బృందం నివేదిక న్యాయస్థానంలో ఉండగానే కబ్జా దారులు బరితెగించి అక్రమనలకు పాల్పడుతున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం పట్ల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



















# ఉప్పల్‌లోని వాసవి డయాగ్నోస్టిక్ సెంటర్ సీజ్



**ఉప్పల్ :** ఉప్పల్ లోని గురు కృపా కాంప్లెక్స్‌లో ఉన్న వాసవి డయాగ్నోస్టిక్ సెంటర్, శోభసాయి డయాగ్నోస్టిక్స్ అల్ట్రాసౌండ్ మెషీన్‌లను జిల్లా వైద్యాధికారులు సీజ్ చేశారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా.టి.రఘునాథస్వామి, కీసర డివిజన్ ఉప జిల్లా వైద్య %ఽ% ఆరోగ్య అధికారి డా.ఎన్.నారాయణరావుతో పాటు ప్రోగ్రాం అధికారి (మాతృ-శిశువు) ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉప్పల్‌లోని వైద్యాధికారిణి డాక్టర్ సౌందర్య లత, శ్రీనివాస్, గర్భనిర్ధారణ ప్రక్రియలకు సంబంధించిన సూచనలను పేర్కొనకపోవడం, అందుబాటులో లేకపోవడం, సరిగ్గా నింపని ఫారం-ఎఫ్‌లు, స్కాన్ చేస్తున్న వైద్యులు సంతకం చేయని నివేదికలు, తప్పనిసరి రిజిస్టర్‌లను నిర్వహించకపోవడం, ఆన్‌లైన్‌లో సమర్పించకపోవడం ఎంట్రీలు, ప్రీ-కాన్సెప్షన్, ప్రీ-నేటల్ డయాగ్నోస్టిక్ టెక్నిక్స్ యాక్ట్, 1994 కింద నిబంధనలు, సెక్షన్ల ప్రకారం, ఉప్పల్లో ఉన్న గురు కృపా కాంప్లెక్స్‌లోని వాసవి డయాగ్నోస్టిక్ సెంటర్, శోభసాయి డయాగ్నోస్టిక్స్ అల్ట్రాసౌండ్ మెషీన్‌లను సీజ్ చేశారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో గర్భనిర్దార్దిత స్కాన్లు సరిఅయిన దస్తావేజులు లేనిచో ప్రీ-కాన్సెప్షన్, ప్రీ-నేటల్ డయాగ్నోస్టిక్ టెక్నిక్స్ యాక్ట్, 1994 కింద కఠినమైన చర్యలు ఉంటాయని జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా.టి.రఘునాథస్వామి తెలిపారు.

# మాజీ ఎంపీ తుమ్మలపల్లి దామోదర్ రెడ్డి మృతదేహానికి నివాళులు

### తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి



**నల్లగొండ జిల్లా ప్రతినిధి, మే 14, (క్విక్ టుడే ) :** నల్గొండ జిల్లాకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు ,నల్గొండ మాజీ ఎంపీ తుమ్మలపల్లి దామోదర్ రెడ్డి (85) స్వర్గస్థులైనారు. ఈ విషయం తెలియగానే తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సంతోష్ నగర్ లోని వారి స్వగృహానికి వెళ్లి దామోదర్ రెడ్డి పార్థీవదేహానికి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు . నల్గొండ జిల్లా పిఏ పల్లి మండలం అజ్మాపురం గ్రామానికి చెందిన దామోదర్ రెడ్డి గారు 1979 లో నల్గొండ ఎంపీగా గెలిచి ప్రజలకు ఎంతో సేవ చేసారని గుత్తా సుఖేందర్ రెడ్డి తెలిపారు .

# టీచర్లపై లాఠీ చార్జి బాధాకరం

**- విద్యార్థి సంఘం నేత కోట శివశంకర్**



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో మే 14(క్విక్ టుడే):** నారాయణఖేడ్ ప్రాంతంలో టీచర్లపై జరిగిన లాఠీచార్జిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటా శివశంకర్ మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. టీచర్లపై లాఠీ చార్జ్ జరగడం పట్ల వారికి ఆర్డిఓ పోలీసులు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ వ్యాప్తంగా ప్రాణాలు సైతం లెక్కచేయకుండా అనేకమంది ఉపాధ్యాయులు ప్రభుత్వ ఉద్యోగులు ఎన్నికల విధి నిర్వహణలో భాగంగా ఎంతో కష్టపడి పని చేస్తుంటే వారికి రావాల్సిన గౌరవ వేతనం కూడా అక్కడి స్థానిక ఆర్డిఓ చాలా దారుణంగా సగానికి సగం డబ్బులు నొక్కి వేసి సగం డబ్బులు ఇవ్వడాన్ని నిరసిస్తూ టీచర్లు ఆందోళనలు చేస్తే వారిపై అమానుషంగా లాఠీచార్జి చేయడం ఇది యావత్ ఉపాధ్యాయ లోకానికి విద్యార్థులకు యావత్ సమ సమాజానికి సిగ్గుచేటు అన్నారు. డబ్బుల కోసం కక్కుర్తి పడి టీచర్లను అవమానపరచడం చాలా అన్యాయమని వెంటనే బేషరతుగా ఆర్డీవోని సస్పెండ్ చేయాలని తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం డిమాండ్ చేస్తుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అన్ని జిల్లాల కలెక్టర్లు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని ఎన్నికల విధి నిర్వహణలో పనిచేసిన వారందరికీ గౌరవ వేతనం సమానంగా అందించాలని ప్రభుత్వాన్ని కోటా శివశంకర్ డిమాండ్ చేశారు.

# జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి

**- జిల్లా న్యాయ సేవాధికార కార్యదర్శి జి.భానుమతి**



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో మే 14 (క్విక్ టుడే) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్ట్ లో జూన్ 8వ తేదీన జరిగే జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏమైనా కేసులు ఉన్నట్లైతే వాటిని (కాంప్రమైజ్ ) రాజీ చేసుకోవచ్చని అన్నారు. యాక్సిడెంట్ కేసులు సివిల్ కేసులు చీటింగ్ చిట్ ఫన్డ్ భూతగాదాలకు సంబంధించిన కేసులు ఉంటే పరిష్కరించుకోవాలన్నారు. వివాహ బంధానికి సంబంధించిన కేసులు చిన్నచిన్న దొంగతనం ట్రాఫిక్ చాలాన్ డ్రంక్ అండ్ డ్రైవ్ కుటుంబ తగాదాలు బ్యాంకు కేసులు టెలిఫోన్ కొట్టుకున్న కేసులు సైబర్ క్రైమ్ కేసులు ఈ లోకదాలత్ లో రాజీ చేసుకుని కేసును పూర్తిగా క్లోజ్ చేసుకునే అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# మహబూబాబాద్‌లో కాంగ్రెస్‌దే పైచేయి?

## పార్లమెంట్ ఎన్నికల్లో ఓటర్ల మనోగతం!

**పినపాక మే 14,క్విక్ టు డే న్యూస్ :**

గతంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మూడు పార్టీల ద్వారా ఓటర్లకు అధిక మొత్తంలో డబ్బులు, మద్యం, బిర్యానీ ప్యాకెట్లు అందించడంతో మూడు పార్టీల అభ్యర్థులకు ఓటర్లు ఓట్లు వేశారు. దాంతో అతి తక్కువ మెజార్టీతో గెలుపొందిన అభ్యర్థులు ఉన్నారు. ఎక్కువ శాతం గెలుపొందిన అభ్యర్థుల ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. తద్వారా కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వంలో కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ తెలంగాణ ప్రజల మనోభావాలను గ్రహించి ముఖ్యంగా పేద బడుగు బలహీన వర్గాల కోసం తుక్కుగూడలో ఏర్పాటుచేసిన భారీ బహిరంగ సభలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన సోనియాగాంధీ 6 గ్యారంటీల పథకాల అమలు ప్రవేశం పెట్టడంతో తెలంగాణ ప్రజల్లో కొంతవరకు ఆశలు రేకెత్తించాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలలు కాకముందే తిరిగి పార్లమెంటు ఎన్నికల తేదీ ఖరారు కావడంతో ప్రజల్లో ఉత్సాహం ఉరకలు వేస్తూ పరుగులు తీసాయ్. జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓటుకి రెండు నుంచి ఐదు వేల వరకు ఓటర్లకు పంచిన సందర్భం మరువక ముందే పార్లమెంట్ ఎన్నికలు కనిపిస్తుండడంతో ప్రజల్లో అత్యాశలు పెరిగిపోయినయ్. అసెంబ్లీ ఎన్నికలకు రెండు నుంచి ఐదు వేల రూపాయలు ఇస్తే ఈసారి పార్లమెంట్ ఎన్నికల్లో ఇంకా ఎక్కువ డబ్బులు పంచుతారనే ఆలోచన ఓటర్లల్లో నాటుకు పోయి ప్రతి నియోజకవర్గంలో, ముఖ్యంగా పినపాక నియోజకవర్గం లో ప్రజలు కార్యకర్తలుగా అధికార పార్టీ కాంగ్రెస్ కు, బి ఆర్ఎస్ పార్టీల ప్రచారాలకు ఉదయం నుండి రాత్రి వరకు విస్తృత ప్రచారాలు నిర్వహించారు. పార్టీ ప్రచారాలకు హాజరైన ప్రజలకు ఉదయం టిఫిన్ మధ్యాహ్నం భోజనం సాయంత్రం 300 రూపాయలు ఇచ్చేవారని సమాచారం. అయితే తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికలు, ఆంధ్రలో అసెంబ్లీ, పార్లమెంటు రెండు ఒకేసారి ఎన్నికలు రవడంతో ప్రజలంతా అలర్ట్ అయి ఎన్నికలు కోసం ఎదురుచూశారు. ఇంతలో ఎన్నికలు తేదీ రానే వచ్చింది. ఆంధ్రాలో అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికల్లో ప్రతి కుటుంబానికి 20 నుంచి 30 వేల రూపాయలు పంచిపెట్టినట్లు సమాచారం అందడంతో. తెలంగాణలో కుటుంబానికి కనీసం 10 వేల రూపాయలు ఇస్తారేమోనని ఆశించిన ఓటర్లకు అధికార పార్టీ, బిఆర్ఎస్ పార్టీలు మొండి చేయి చూపించి ఓట్లు దండుకుందామని చూశారు. అని పినపాక నియోజకవర్గం ప్రజలు తెలివైన వారు కావడంతో ఆయా పార్టీల అభ్యర్థుల ద్వారా ఒకరు ఓటికి 250 రూపాయలు ఇస్తే మరొక పార్టీ నాయకులు వంద రూపాయలు చొప్పున పంచిపెట్టడంతో ఓటర్లలో అసహనం మరింత పెరిగి అసలు ఓటు ఎవరికి వేయొద్దని నిర్ణయించుకున్న వారు లేకపోలేదు. ఈ క్రమంలో ఉదయం ఏడు గంటలకు పోలింగ్ ప్రారంభమైనప్పటి నుంచి సాయంకాలం వరకు పోలింగ్ బూతులలో వేళ్ళ మీద లెక్క పెట్టే విధంగా ఓటర్లు వచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారు. తెలంగాణ లో కాంగ్రెస్ అధికార పార్టీ చేపట్టడంతో ఎలాగైనా గెలుస్తామని ధీమాలో కాంగ్రెస్ నాయకులు ఉండడం, దానికి తోడు చోటామోటా నాయకులు డబ్బులు పంచుకున్న గెలుస్తామనే ఓవర్ కాన్ఫిడెన్స్ తోడవడంతో చివరి సమయంలో ఓటర్లను పట్టించుకోకపోవడంతో పోలింగ్ నమోదు శాతం కూడా సగానికి తగ్గడం ఎందుకు నిదర్శమని పలువురు భావిస్తున్నారు. ఇకపోతే భారతీయ జనతా పార్టీ తరపున మహబూబాబాద్ పార్లమెంటు అభ్యర్థిగా బరిలో నిలిచిన ప్రొఫెసర్ సీతారాం నాయక్ పార్లమెంట్ ఎన్నికల తేదీ ఖరారు అయినప్పటి నుంచి ఒకే ఒకసారి వినపాక నియోజకవర్గం లోని మణుగూరు పట్టణంలో ప్రచార నిమిత్తం పర్యటించి వెళ్లడంతో బిజెపి ఉనికి పూర్తిగా కోల్పోయిందని స్థానికులు చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనా పినపాక నియోజకవర్గం లో బిజెపి ప్రభావం ఎక్కువ లేదనే చెప్పొచ్చు. కేవలం ఉనికి కోసం మాత్రమే ఎన్నికల బరిలో ఉంటున్నారని తెలుస్తోంది. ప్రజలను కార్యకర్తలను ఎన్నికల సమయంలో 20 నుండి 30 రోజులపాటు నాయకులు వెంటబెట్టుకొని ఆయా పార్టీల అభ్యర్థుల గెలుపు కోసం పల్లె పట్టణ ప్రాంతాలలో విస్తృతంగా ప్రచారం నిర్వహించుకొని చివరి రోజు కనీసం కార్యకర్తలకు నాయకులు మొహం చూపించకుండా దాగుడుమూతలు ఆడడం ఎంతవరకు సమంజసం అని ప్రచారాలను నిర్వహించిన కార్యకర్తలు ఆవేదన చెందుతున్నారు. రోజువారి ప్రచారానికి వెళ్లిన వారికి రెండు వందల రూపాయలు, మధ్యాహ్నం భోజనం పెట్టి పంపించేవారని, ఓటుకు రెండు నుంచి మూడు వందల రూపాయలు ఇవ్వడం ఏంటి అని ఓటర్లు నాయకులను ఎదురు తిరిగి ప్రశ్నించిన వారు లేకపోలేదు. ఈ నేపథ్యంలో జూన్ 4న ఓట్ల లెక్కింపులో అతి తక్కువ స్వల్ప మెజారిటీతో అభ్యర్థులు గెలుస్తారు తప్ప భారీ మెజార్టీ ఎవరికి రాదని ఓటర్లు అంచనా వేస్తున్నారు. ఇకనైనా నాయకులు వంటెద్దు పోకడలు మానుకొని ప్రజల మనోభావాలను గ్రహించి సుపరిపాలన అందిస్తారని ఆశిద్దాం...

# కాంగ్రెస్ దే హవా..

**- పార్లమెంటులో ఎంపిగా రఘురాం రెడ్డి అడుగుపెట్టడం ఖాయం**

**- ఎన్నికల్లో అహర్నిశలు కృషి చేసిన వారికి ధన్యవాదాలు**

**- బీఆర్ఎస్ బిజెపిలపై పెరిగిన వ్యతిరేకత**

**- పార్లమెంట్ ఎన్నికల కో-ఆర్డినేటర్ నాగా సీతారాములు**



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మే 14(క్విక్ టుడే):** పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే విజయమని అభ్యర్థి అయిన రఘురాం రెడ్డి ఎంపీగా పార్లమెంటులో అడుగుపెట్టడం ఖాయమని ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల కో-ఆర్డినేటర్ నాగా సీతారాములు పేర్కొన్నారు. మంగళవారం కొత్తగూడెం విద్యానగర్ లోని రెవిన్యూ మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి గట్టి పునాది ఉందని ఎన్నికలు ఏవైనా ప్రజలు కాంగ్రెస్ పార్టీకే జై కొడతారన్నారు. పదేళ్ల అధికారంలో ఉండి ప్రజలను గాలికి వదిలేసి కుటుంబ పాలన సాగించడాన్ని గమనించిన ప్రజలు మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో గట్టి బుద్ధి చెప్పారన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ తెలంగాణకు చేసింది ఏమి లేదని ప్రజలు గ్రహించారని తెలిపారు. తెలంగాణలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను దేశ వ్యాప్తంగా అమలు జరగాలంటే కాంగ్రెస్ కు ఓటేసి రాహుల్ ను ప్రధాని చేయాలనీ కృత నిశ్చయంతో ఉన్నారన్నారు. ఏ బూత్ లో చూసినా కాంగ్రెస్ ప్రభంజనం కనిపించిందన్నారు. ఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డి లక్షకు పైగా మెజారిటీతో ఘన విజయం సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎంపీ ఎన్నికల్లో అహర్నిశలు కృషి చేసిన ప్రజా ప్రతినిధులకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ రావు, కాంగ్రెస్ నాయకులు కోనేరు చిన్ని, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న, టిజెఎస్ నాయకులు శివప్రసాద్, కౌన్సిలర్ వై.శ్రీనివాస్ రెడ్డి, సుజాతనగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, చుంచుపల్లి మండల అధ్యక్షులు అంతోటి పాల్, కాంగ్రెస్ నాయకులు గొల్లపల్లి దయానంద్, చీకటి కార్తీక్, పాల సత్యనారాయణ రెడ్డి, బాల ప్రసాద్, రాము, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో బిజెపికి అత్యధిక సీట్లు వస్తాయి

**- ఓటింగ్ శాతం సైతం పెరుగుతుంది**

**- బిజెపిని ఆదరించిన ప్రజలందరికీ ధన్యవాదాలు**

**- భవిష్యత్తు తరం భారతీయ జనతా పార్టీదే**

**- భద్రాద్రి బిజెపి జిల్లా అధ్యక్షుడు కె.వి.రంగా కిరణ్**



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మే 14(క్విక్ టుడే):** తెలంగాణలో బిజెపికి అత్యధిక సీట్లు రావడం ఖాయమని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిజెపి అధ్యక్షులు కె.వి రంగా కిరణ్ మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో స్పష్టం చేయడం జరిగింది. బిజెపికి సీట్లు పెరగడమే కాకుండా అన్నిచోట్ల బిజెపికి ఓటింగ్ శాతం సైతం పెరగబోతుందని ఆయన పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీని ఆదరించిన ఓటర్లకు రంగా కిరణ్ ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా రెండు పార్లమెంటు నియోజకవర్గాలైన ఖమ్మం, మహబూబాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్లో బిజెపి నుండి పోటీ చేసిన అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలవగల అవకాశాలను ఓటర్లు కల్పించడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే భారతీయ జనతా పార్టీకి అత్యధిక సీట్లు వస్తాయని అనేక సర్వేలు తెలుపుతున్నాయని ఇంతటి ఆధార అభిమానాలు చూపిన తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కూడా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు భారతీయ జనతా పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు కె.వి రంగా కిరణ్ పేర్కొన్నారు.

# ఎపిలో 81 శాతం వరకు పోలింగ్

### ఎస్ఈసీ ముఖేష్ కుమార్ మీనా వెల్లడి

**అమరావతి,మే14:** ఏపీలో అర్ధరాత్రి 2 గంటల వరకూ పోలింగ్ జరిగినట్లు ఎస్ఈసీ ముఖేష్ కుమార్ మీనా తెలిపారు. 2019 ఎన్నికల్లో 79.2 శాతం పోలింగ్ నమోదైందని ఈసారి దానిక ంటే పెరిగే అవకాశం ఉందని స్పష్టం చేశారు. విజయవాడ రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో కీలక విషయాలు వెల్లడించారు. రాష్ట్రంలో 0.6 శాతం పోస్టల్ బ్యాలెట్?తో కలిపి మొత్తం 79.8 శాతం పోలింగ్ నమోదైనట్లు తెలిపారు. మే 13న జరిగిన ఎన్నికల్లో అర్ధరాత్రి 12 గంటల వరకూ 78.25 శాతం పోలింగ్ నమోదైనట్లు అంచనా వేశారు. వీటికి 1.2శాతం పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ కలిపితే 79.4 శాతం నమోదవుతుందని వివరించారు. రాత్రి 12 తర్వాత కూడా పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు క్యూలో ఉన్నట్లు తెలిపారు. వారి కోసం ప్రత్యేకంగా కొత్త ఇ÷ఎఓ లు ఏర్పాటు చేశామన్నారు. సుమారు 20 కేంద్రాల్లో కొత్త ఇ÷ఎఓ లకు మాక్ పోలింగ్ నిర్వహించి ఓటర్లకు ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించామన్నారు. ఈరోజు మధ్యాహ్నం వరకు పూర్తి వివరాలు, నమోదైన పోలింగ్ శాతం కూడా వస్తుందని చెబుతున్నారు. ఇప్పటి వరకు నమోదైన పోలింగ్ సరళిని బట్టి 81శాతం వరకు నమోదై ఉండవచ్చని తాము అంచనావేస్తున్నట్లు తెలిపారు.

# వరంగల్‌లో స్ట్రాంగ్ రూమ్‌లకు ఇవిఎంలు

### భద్రతను పరిశీలించిన పోలీస్ కమిషనర్

**వరంగల్,మే14:** సార్వత్రిక ఎన్నికల పోలింగ్ సోమవారం ప్రశాంతంగా ముగిసింది. ఓటర్లు ఎంతో ఉత్సాహంగా ఓటు హక్కు వినియోగించుకొని తమ బాధ్యతను నెరవేర్చారు. ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థుల భవితవ్యం ఈవీఎంలలో భద్రంగా నిక్షిప్తమయ్యాయి. కాగా, పార్లమెంటు ఎన్నికలకు సంబంధించి వరంగల్ఎనమాముల మార్కెట్‌లోని గోడౌన్లలో ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూములను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఈవీఎంల భద్రత కోసం ఏర్పాటు చేసిన మూడు అంచెల భద్రత ఏర్పాట్లపై ఆయన పోలీస్ అధికారులతో సమీక్ష జరిపారు. అనంతరం ఈవీఎంల భద్రత కోసం చేపట్టాల్సిన చర్యలపై పోలీస్ అధికారులకు సూచనలు చేశారు. కాగా, ఓటరు తీర్పు ఎటు వైపు ఉన్నదో జూన్ 4న జరిగే ఓట్ల లెక్కింపులో తేలనున్నది.

(మొదటి పేజీ తరువాయి)

## ప్రసంగాలతో జాగ్రత్త

ఎన్నికల సంఘం కీలక సూచనలు చేసింది. ఎన్నికల వేళ ఆయా పార్టీల అగ్ర నాయకుల నుంచి మంచి ప్రసంగాలను ఆశిస్తారని.. దీంతో వారు ఆమేరకు నడచుకోవాలని సూచించింది. దేశ సామాజిక నిర్మాణాన్ని దెబ్బతీయకుండా ఉండేందుకుగాను తదుపరి ప్రచారంలో తమ ప్రసంగాలను సరిదిద్దుకోవాల్సిన బాధ్యత వారిపై ఉందని స్పష్టంచేసింది. మార్చి 16న సార్వత్రిక ఎన్నికల ప్రకటన వెలువడిన వెంటనే దేశవ్యాప్తంగా ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చింది. ఈక్రమంలోనే ఎన్నికల కోడ్ అమలుపై ఈసీ తాజాగా తన రెండో నివేదికను విడుదల చేసింది. తమవద్ద నమోదైన 90 శాతానికిపైగా ఫిర్యాదులను పరిష్కరించినట్లు వెల్లడించింది. కాంగ్రెస్, భాజపాకు సంబంధించిన కొన్ని ఫిర్యాదులు మినహా ఆయా పార్టీల నుంచి వచ్చిన పెద్ద కేసులేవీ పెండింగ్‌లో లేవని తెలిపింది. 'దేశంలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చి దాదాపు రెండు నెలలు పూర్తయ్యింది. ఇప్పటివరకు జరిగిన ప్రచారం చాలావరకు హింసారహితంగా, ప్రలోభాలు, గందరగోళానికి తావులేకుండా సాగింది' అని పేర్కొంది. జూన్ 1న చివరి దశ పోలింగ్ ముగియనుండగా.. 4న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

## కాశీతో నా అనుబంధం ప్రత్యేకం

పంచుకున్నారు. ఈ వీడియోలో మోదీ తొలిసారి వారణాసిని ఎప్పుడు సందర్శించారు. ఎన్నికల ప్రచారాన్ని ఎలా ప్రారంభించారు. లాంటి వివరాలను పేర్కొన్నారు. ఇక బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత వారణాసి రూపురేఖలు ఎలా మారాయన్న విషయాన్ని ఇందులో సవివరంగా వివరించారు. ఇక వీడియోతో పాటు నరేంద్ర మోదీ.. 'కాశీతో నా అనుబంధం అద్భుతమైంది. సమగ్రమైంది, సాటిలేనిది. ఈ భావాన్ని మాటల్లో వ్యక్తీకరించలేను' అంటూ ఎమోషనల్ పోస్ట్ చేశారు.

## వారణాసిలో మోడీ నామినేషన్

అనంతరం కాశీ విశ్వనాథుడి ఆలయంలో పూజలు చేశారు. రాత్రి ఇక్కడే బస చేశారు. నామినేషన్ నిమిత్తం మోదీ పర్యటన ఏర్పాట్లను హోంశాఖ మంత్రి అమిత్‌షా, సీఎం యోగి ఆదిత్యనాథ్ పర్యవేక్షించారు. ఆ పార్టీ సీనియర్ నేత సునీల్ బన్సల్ చాలా రోజుల నుంచి వారణాసిలో ఉండి పనులను చక్కబెట్టారు. ఇక, ఈ రోజు ఉదయం మోదీ 'ఎక్స్' వేదికగా ఒక ఎమోషనల్ వీడియోను షేర్ చేశారు. కాశీతో ఉన్న అనుబంధాన్ని పంచుకున్నారు. ఏడో విడతలో జూన్ ఒకటిన ఈ స్థానానికి పోలింగ్ జరగనుండగా.. నామినేషన్ దాఖలు చేయడానికి గడువు నేటితో ముగియనుంది. ఇక్కడ ప్రధానిపై కాంగ్రెస్ నుంచి యూపీ రాష్ట్ర పార్టీ శాఖ అధ్యక్షుడు అజయ్‌రాయ్ నిలబడిన సంగతి తెలిసిందే. మోదీపై ఈయన పోటీ చేయడం వరుసగా మూడోసారి కావడం గమనార్హం. 2014లో ప్రధాని తొలిసారి ఇక్కడ పోటీ చేయగా.. 56శాతం ఓట్లతో విజయం సాధించారు. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన అజయ్ రాయ్‌కి కేవలం 75వేల ఓట్లు దక్కాయి. ఆమ్ ఆద్మీ తరఫున అరవింద్ కేజ్రీవాల్ రెండో స్థానంలో నిలిచారు. ఇక, 2019 ఎన్నికల్లో ప్రధానికి 63 శాతం ఓట్లు రాగా.. అజయ్‌రాయ్‌కి 14శాతం ఓట్లు దక్కాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వారణాసి లోక్ సభ స్థానం నుంచి నామినేషన్ దాఖలు చేశారు. వరసగా మూడోసారి ఇక్కడి నుంచి మోదీ బరిలోకి దిగారు. 2019, 2014లో కూడా వారణాసి నుంచి మోదీ పోటీ చేసి గెలుపొందిన సంగతి తెలిసిందే. నామినేషన్ వేసిన తర్వాత రుద్రాక్ష కన్వెన్షన్ సెంటర్‌లో పార్టీ కార్యకర్తలతో ప్రధాని మోదీ భేటీ అయ్యారు. వారణాసిలో లోక్‌సభ అభ్యర్థిగా మరోసారి పోటీచేస్తున్న నరేంద్ర మోదీ సోమవారం ఆరు కిలోమీటర్ల మేర పట్టణంలో భారీ రోడ్‌షో నిర్వహించారు. విద్యా రంగ సంస్కర్త మదన్‌మోహన్ మాలవీయా విగ్రహానికి పూలమాల సమర్పించి యాత్రను ప్రారంభించారు. రోడ్‌షోలో ఆయన వెంట యూపీ సీఎం యోగీ ఆదిత్యనాథ్ ఉన్నారు. ప్రధానమంత్రికి ఆహ్వానం పలుకుతూ, కనీసం వంద చోట్ల స్వాగత తోరణాలు ఏర్పాటుచేశారు. కాషాయ దుస్తులు ధరించిన మహిళలు రోడ్డుకు అటు ఇటు పెద్దఎత్తున గుమిగూడి రోడ్‌షోకు స్వాగతం పలికారు. నరేంద్రమోదీపై పూలవర్షం కురిపించారు.

## కవితకు మరోమారు నిరాశ

జ్యుడీషియల్ కస్టడీ పొడగించాలని కోర్టును ఈడీ కోరింది. 8 వేల పేజీలతో సప్లిమెంటరీ చార్జిషీట్ దాఖలు చేశామని ఈడీ తెలిపింది. దీంతో జుడీషియల్ కస్టడీని పొడగిస్తూ కోర్టు నిర్ణయం తీసుకుంది. ఈడీ దాఖలు చేసిన సప్లిమెంటరీ చార్జిషీట్ పరిగణనలోకి తీసుకునే అంశంపై మే 20 న విచారణ జరుపుతామని రౌస్ అవెన్యూ కోర్టు పేర్కొంది.

## 13 ఎంపి స్థానాలు గెలవబోతున్నాం

శ్రేణులు పూర్తి స్థాయిలో భాజపాకు పనిచేశాయి. భాజపాకు ఇవాళ ఫీడ్ బ్యాక్ తెప్పించుకుంటే 13 స్థానాలు వస్తాయని సమాచారం ఉంది. ఇంతటితో రాజకీయ కార్యకలాపాలు ముగిశాయి. ఇప్పటినుంచి పరిపాలనపై దృష్టి ఉంటుందన్నారు. రేపటి నుంచి పరిపాలనపై పూర్తిగా దృష్టి పెడుతామన్నారు. ధాన్యం కొనుగోలు రుణమాఫీపై దృష్టి పెడతామని వివరించారు. స్కూళ్లు ఓపెన్ అవుతాయి కాబట్టి వాటిపై దృష్టి పెడుతామని అన్నారు. రుణమాఫీ కోసం ఎఫ్ఆర్బీఎం పరిధిలో లోన్ తీసుకుంటామని చెప్పారు. ఇక రాజకీయం ముగిసిందని.. రాష్ట్రంలో తన దృష్టి పూర్తిగా పరిపాలనపైనే పెడుతానని తెలిపారు. ప్రతిపక్షాలు విమర్శలు ఏం అనుకున్న తాను పట్టించుకొనని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు కూడా పూర్తిగా ఇవ్వలేదని ప్రతిపక్షాలు అన్నాయని.. ఇప్పుడు రైతు బంధు నిధులు వేశాక మా క్రెడిట్ అని చెబుతున్నారని అన్నారు. అసెంబ్లీలో చర్చ చేసి ఏదైనా నిర్ణయం తీసుకుంటామని... లేదంటే అఖిలపక్షం పెడుతామని చెప్పారు. రేషన్ షాపుల్లో నేరుగా రైతుల నుంచి కొనుగోలు చేసి పంచుతామని స్పష్టం చేశారు. సామాన్యులు కొనుగోలు చేసే 9 వస్తువులు రైతుల నుంచి కొనుగోలు చేసి ఇస్తామన్నారు. రేషన్ షాపుల్లో సన్న బియ్యం ఇస్తామని హామీ ఇచ్చారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించి ప్రజలకు ఇస్తామని మాటిచ్చారు. స్టేట్‌కు ఏం కావాలో వాటిని అమలు చేసేలా చూస్తామని అన్నారు. రైతులకు ఎలాంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. రైతు రుణమాఫీ, సమస్యలు, విద్యా సంవత్సరం మొదలుకానుంది, సన్నబియ్యం సరఫరా, పుస్తకాలు, యూనిఫామ్ తదితర అంశాలపై సమీక్ష చేస్తా. ఫార్మర్ వెల్ఫేర్ కార్పొరేషన్ ఏర్పాటుచేసి దానికి ఆదాయం సమకూర్చుతాం. దాని ద్వారా రుణం తీసుకుని రైతు రుణమాఫీ చేస్తాం. రైతుకు పెట్టుబడి, గిట్టుబాటు ధరలపై ప్రత్యేక దృష్టి ఉంటుంది. రేషన్ దుకాణాల ద్వారా గతంలో మాదిరి ఎక్కువ వస్తువులు తక్కువ ధరకు ఇస్తాం. ఏయే వస్తువులు ఇవ్వొచ్చో పరిశీలించి నిర్ణయిస్తాం. ధాన్యం కొనుగోలు విషయంలో మిల్లర్లు రైతులకు అన్యాయం చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని సీఎం స్పష్టం చేశారు.

## రాగల మూడు రోజుల్లో

ఎత్తులో ఆవర్తనం ఏర్పడిందని వాతావరణకేంద్రం సంచాలకులు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. తెలంగాణలో రాగల మూడు రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరుగా వర్షాలు పడతాయని హైదరాబాద్‌లోని వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈ రోజు, బుధవారం రాష్ట్రంలోని కొన్ని జిల్లాలో 30, 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని తెలిపింది. ఇక గురువారం ఉదయం నుంచి భారీగా ఈదురుగాలులతోపాటు ఓ మోస్తరుగా వర్షాలు కురుస్తాయని పేర్కొంది. మహారాష్ట్రలోని పశ్చిమ విదర్భ పరిసర ప్రాంతాల్లో సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తులో అవర్తనం ఏర్పడిందని వాతావరణ కేంద్రం విడుదల చేసిన ప్రకటనలో వివరించింది.

## స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద మూడంచెల భద్రత

కౌంటింగ్ కేంద్రాలు, స్టాంరగ్ రూమ్స్ వద్ద రౌండ్ ది క్లాక్ సీసీ కెమెరాలతో నిఘా పెట్టారు. అలాగే స్టాం÷-రగ్ రూముల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంది. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద కేంద్ర, రాష్ట్ర బలగాలతో భద్రత కట్టుదిట్టం చేశారు. అగ్నిమాపక సిబ్బందిని కూడా అందుబాటులో ఉంచారు.కాగా.. రాష్ట్ర వ్యాప్తంగా లోక్‌సభ పోలింగ్ ప్రక్రియ ముగిసింది.
నిన్న ఉదయం 7 గంటల పోలింగ్ మొదలవగా సాయంత్రం 6 గంటల వరకు కొనసాగింది. కొన్ని చోట్ల సరైన సమయానికే పోలింగ్ ముగియగా.. మరికొన్ని పోలింగ్ బూత్‌ల వద్ద మాత్రం రాత్రి 11 గంటల వరకు పోలింగ్ కొనసాగింది. 6 గంటల లోపు క్యూలో నిల్చున్న ఓటర్లకు నిర్ణీత సమయం ముగిసిన తర్వాత కూడా కూడా ఓటు వేసే అవకాశం కల్పించారు. దీంతో పలు ప్రాంతాల్లో రాత్రి 11 గంటల వరకు పోలింగ్ ప్రక్రియ జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 64.74శాతం పోలింగ్ నమోదు అయ్యింది.

# నిరుపయోగం.. ట్రాఫిక్ సిగ్నల్స్!

- ట్రాఫిక్ అస్తవ్యస్తంతో ఇబ్బందులు
- ప్రధాన రోడ్డు పక్కన ఆటోలు పార్కింగ్
- ప్రజలకు అసౌకర్యం అసహనం
- పట్టించుకునేది ఎవరు?

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో మే 14(క్విక్ టుడే) :**
ట్రాఫిక్ ను నియంత్రించేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నల్స్ సిస్టం పనిచేయడం లేదు. ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేసిన కొన్ని రోజులకే మరమ్మతులకు గురైనట్లుగా తెలుస్తుంది. డూమ్ లైట్లు విరిగి వేలాడుతున్న పరిస్థితి ఉంది. లైటింగ్ సంబంధించిన సర్కిట్ ప్యానెల్ కూడా








అస్తవ్యస్తంగా దర్శనమిస్తుంది. సిగ్నల్ సిస్టం అనేది ఎప్పుడు పనిచేస్తూ ఉండాల్సి ఉండగా కొన్ని నెలలకే పని చేయకపోవడంతో విమర్శలు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. భద్రాద్రి జిల్లా కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తా పోస్ట్ ఆఫీస్ సెంటర్ ఏరియాలలో సిగ్నల్ పాయింట్స్ ను ఏర్పాటు చేశారు. ఇవి పని చేసిన కాలంలో ట్రాఫిక్ సమస్య లేకుండా పోయింది. ఎప్పుడైతే సిగ్నల్ సిస్టం పనిచేయడం లేదో అప్పటినుండి మళ్ళీ ట్రాఫిక్ సమస్య తలెత్తడంతో ద్విచక్ర వాహనదారులు పాదాచారులు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొనడం గమనార్హం.

**ప్రధాన రోడ్డు పక్కనే ఆటోలు నిలుపుదల...**
జిల్లా కేంద్రంలోని ప్రధాన సెంటర్లలో ప్రధాన రోడ్ల పక్కన ఆటోలను ఇష్టారాజ్యంగా నిలుపుదల చేయడంతో ప్రజలకు అసౌకర్యంగా మారడంతో పాటుగా అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఆటోలను నడి సెంటర్లో నిలుపుదల చేసి ప్రయాణికులను ఎక్కించుకోవడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యను ట్రాఫిక్ పోలీసులు పరిష్కరించడంతోపాటుగా పనిచేయని ట్రాఫిక్ సిగ్నల్స్ వ్యవస్థకు మరమ్మతులు చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

# సింగరేణి స్థలాలు కబ్జా!

- సోలార్ ప్లాంట్ పక్కన అక్రమ కట్టడాలు
- అధికారులకు ఫిర్యాదు నిర్మాణాలు కూల్చివేతలు





**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో మే 14(క్విక్ టుడే):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని పలు ప్రాంతాలలో ఉన్న సింగరేణి కాళీ స్థలాలపై కొందరు కన్నేసి వాటిని కబ్జాలు చేస్తున్న దారుణ పరిస్థితి నెలకొంది. కొత్తగూడెం మున్సిపల్ పరిధిలోని రామవరం, రైటర్ బస్తి, బర్లిఫిట్, సింగరేణి ప్రధాని హాస్పిటల్ సమీపంలో ఉన్న సింగరేణి కాళీ స్థలాలతో పాటు రుద్రంపూర్ ఏరియాలో ఉన్న సింగరేణి స్థలాలను కొందరు ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నట్లు పలువురు ఆరోపిస్తున్న విషయం అందరికీ తెలిసిందే. కాళీ స్థలాలు చుట్టూ ప్రహరీ లేని కారణంగా భూములు కబ్జాకు గురవుతున్నాయని కొంతమంది మాజీ కార్మికులతో పాటు ప్రజాసంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. ఇటీవల సింగరేణి ఏరియా పరిధిలోని కంపెనీ భూమిలో ఒకరు అక్రమ కట్టడాలు నిర్మించగా అట్టి నిర్మాణంపై కొందరు ఏరియా అధికారులకు ఫిర్యాదు చేయడంతో వారు వెంటనే స్పందించి అక్రమ నిర్మాణాలను కూల్చివేయడం జరిగింది. మరికొన్ని ప్రాంతాల్లో కూడా అక్రమ కట్టడాలు ఉన్నాయని వాటిని సైతం కూల్చి వేయాలని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

**రామవరం సింగరేణి సోలార్ ప్లాంట్ పక్కన అక్రమ కట్టడం..**
సింగరేణి కొత్తగూడెం ఏరియా రామవరం పరిధిలోని సింగరేణి సోలార్ ప్లాంట్ పక్కన ఇటీవల ఒక మహిళ సింగరేణి భూమిలో అక్రమ నిర్మాణం చేపట్టినట్లు ప్రజలు ఆరోపించిన నేపథ్యంలో నిర్మాణంపై ఏరియా అధికారులకు సైతం ఫిర్యాదులు వెళ్లాయి. వెంటనే అధికారులు స్పందించి సోలార్ ప్లాంట్ పక్కన కట్టిన అక్రమ కట్టడాన్ని కూల్చివేశారు. కానీ ఆ స్థలంలో హెచ్చరిక బోర్డును మాత్రం ఏర్పాటు చేయలేదు. కూల్చిన ప్రదేశంలో సింగరేణి ఏరియా అధికారులు వెంటనే హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

**సింగరేణి సోలార్ ప్లాంట్ స్థలానికి రక్షణ కల్పించాలి...**
కొత్తగూడెం సింగరేణి ఏరియా రామవరం సింగరేణి సోలార్ పవర్ ప్లాంట్ పక్కన ఉన్న కంపెనీ స్థలాలకు రక్షణ కల్పించాలని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం ప్రధాన కార్యదర్శి కోట శివశంకర్ డిమాండ్ చేశారు. ఇక్కడి కాళీ స్థలాలతో పాటు పలు ప్రాంతాల్లో ఉన్న సింగరేణి భూములకు పూర్తిస్థాయిలో రక్షణ కల్పించి కంపెనీ ఆధీనంలో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## సొంత ఇల్లు.. కారు లేని మోడీ

బీజేపీ ఎంపీ అభ్యర్థిగా వారణాసిలో ఆయన సోమవారం నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా అఫిడవిట్‌లో తన ఆస్తుల వివరాలను పొందుపరిచారు. అందులో తన పెట్టుబడులు, స్థిర, చరాస్తులను డిక్లేర్ చేశారు.2014లో మోదీ డిక్లేర్ చేసిన ఆస్తులతో పోల్చుకుంటే 2019లో ఆస్తులు స్వల్పంగా పెరిగాయి. 2014లో తన ఆస్తి విలువ రూ1.66 కోట్లు ఉన్నట్టు ఆయన డిక్లేర్ చేశారు. 2019లో అది రూ.2.51 కోట్లకు పెరిగినట్టు అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫామ్స్ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. కాగా, తాజాగా ఆయన ప్రకటించిన ఆస్తుల వివరాల ప్రకారం, రూ.2.67 లక్షలు విలువచేసే నాలుగు బంగారు ఉంగరాలు ఉన్నాయి. అదనంగా, రూ.9.12 లక్షలు విలువచేసే నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్స్ ఉన్నాయి. ఎన్ఎస్‌సీలో ఆయన పెట్టుబడి 2019లో 7.61 లక్షల నుంచి సుమారు రెండు లక్షలు పెరిగింది. దీనికితోడు, రూ.2.85 కోట్లు బ్యాంక్ ఫిక్స్‌డ్ డిపాజిట్ల (ఈఆబ) రూపంలో ఉన్నట్టు 2024 అఫిడవిట్ తెలిపింది. అయితే, ప్రధానికి ఎలాంటి భూములు కానీ, ఇల్లు, కారు, షేర్లు, మ్యూచుఫల్ ఫండ్స్‌లో పెట్టుబడులు కానీ లేవు. ఆయన చేతిలో రూ.52,920 నగదు మాత్రమే ఉంది. ప్రభుత్వ జీతం, బ్యాంకుల నుంచి వడ్డీలను తన ఆదాయ మార్గాలుగా మోదీ ప్రకటించారు. తన భార్య ఆదాయమార్గాలు తనకు తెలియవని ఆయన తన అఫిడవిట్‌లో స్పష్టం చేశారు. అలాగే, తనపై ఎలాంటి క్రిమినల్ కేసులు కానీ, ప్రభుత్వ బకాయిలు కానీ లేవని ఆయన ప్రకటించారు. ఇకపోతే 1978లో దిల్లీ యూనివర్సిటీలో బ్యాచిలర్ ఆఫ్ ఆర్ట్స్.. 1983లో గుజరాత్ యూనివర్సిటీలో మాస్టర్ ఆఫ్ ఆర్ట్స్ పూర్తి చేసినట్లు అఫిడవిట్‌లో పేర్కొన్నారు. ఇప్పటివరకు తనపై ఎలాంటి క్రిమినల్ కేసులు లేవని తెలిపారు. ఏడో దశలో భాగంగా జూన్ 1న వారణాసిలో పోలింగ్ జరగనుంది.

## ఇండియా,ఎన్డీఏ కూటమిలకు షాక్

ఈ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించబోతున్నాం. తెలంగాణ ప్రజల ఆశీర్వాదంతో బీఆర్ఎస్ అత్యధిక స్థానాల్లో గెలవబోతుంది. ఈనాడైనా ఏనాడైనా బీఆర్ఎస్ పార్టీనే తెలంగాణ ప్రయోజనాలకు శ్రీరామరక్ష అని ప్రజలకు అర్థమైంది. ఆ రెండు పార్టీలు సన్నాయి నొక్కులు నొక్కడానికి, విమర్శలు చేయడానికి, కేసీఆర్‌ను దూషించడానికి పరిమితం అయ్యాయన్నారు. తెలంగాణకు ఏం చేయకపోయినా అడ్డగోలు విమర్శలు చేశాయి. వీరి వల్ల ఏం కాదని ప్రజలకు అర్థమైపోయింది. ఈ ఎన్నికల్లో చేసిన కృషి స్థానిక సంస్థల ఎన్నికలకు పునాది కాబోతుందని కేటీఆర్ పేర్కొన్నారు. ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీకి అయితే పరిస్థితి బాగుండదు. ఈ ఐదు నెలల్లోనే ఎక్కడ లేని వ్యతిరేకతను మూటగట్టుకుంది. ఐదు నెలల్లోనే అసాధారణ వ్యతిరేకత వచ్చిందన్నారు. అడ్డగోలు హామీలిచ్చి నెరవేర్చలేదనే కోపంతో ప్రజలు ఉన్నట్లు పలువురు నాయకులు చెబుతున్నారు. ఈ ఎన్నికల తర్వాతనైనా కాంగ్రెస్ బుద్ధి తెచ్చుకొని 420 హామీలు అమలు చేయకపోతే ప్రజాక్షేత్రంలో పరాభవం తప్పదు అని కేటీఆర్ హెచ్చరించారు. కేంద్రం, రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. ఢిల్లీలో కుస్తీ.. గల్లీలో దోస్తీ అన్నట్టు ఈ రెండు పార్టీల వైఖరి ఉందని కేటీఆర్ మండిపడ్డారు. రాష్ట్రంలో మా ప్రభుత్వం చేసిన మంచి పనులను కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేస్తోంది. కొత్త జిల్లాలను రద్దు చేయాలని, కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేయాలని చిల్లర ప్రయత్నం చేస్తున్నారు. ఆరు గ్యారెంటీలను తుంగలో తొక్కారు. రైతుభరోసా అని చెప్పి మోసం చేశారు. రుణమాఫీ విషయంలో తేదీలు మార్చుతూ సీఎం ఒట్లకు పరిమితమయ్యారు. రైతాంగమంతా కేసీఆర్ ఉన్నప్పుడే వ్యవసాయం బాగుండే అంటున్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి రైతులు కర్రుకాల్చి వాత పెట్టినట్టు అర్థమైంది. ఆ వ్యతిరేకత ఓట్ల రూపంలో కనబడుతుంది. ఆడబిడ్డల్లో కూడా కాంగ్రెస్ పార్టీ పట్ల తీవ్రమైన వ్యతిరేకత కనబడింది. కోటి 67 లక్షల మంది ఆడబిడ్డలకు 100 రోజుల్లో 2500 ఇస్తామన్నారు. తులం బంగారం, స్కూటీ అన్నారు..

## ఇలా చేస్తే ఏ జుట్టు సమస్య ఉండదు?



నేటి జీవనశైలి వల్ల జుట్టుకి సంబందించిన ఎన్నో రకాల సమస్యలు వస్తున్నాయి. ఈ సమస్యలను ఇంటి చిట్కాలతో చాలా తక్కువ ఖర్చుతో చాలా సులభంగా తగ్గించుకోవచ్చు.ఈ మధ్య కాలంలో జుట్టు రాలే సమస్య, తెల్లజుట్టు సమస్య అనేవి చాలా మందిని ఎంతో వేదనకు గురి చేస్తున్నాయి.చాలా చిన్న వయస్సులోనే ఈ సమస్యలు రావటంతో చాలా కంగారు పడి మార్కెట్ లో రకరాల ప్రొడక్ట్స్ వాడేస్తూ ఉన్నారు.అయితే అలా కాకుండా మన ఇంటిలో సహజసిద్దమైన పదార్ధాలతో చాలా సులభంగా తగ్గించుకోవచ్చు. కాస్త ఓపికగా ఈ టిప్స్ పాటిస్తే చాలా మంచి పలితాన్ని పొందవచ్చు.ఈ టిప్స్ కోసం రెండు ఇంగ్రిడియన్స్ ఉపయోగిస్తున్నాం. గుప్పెడు కరివేపాకు ఆకులను తీసుకొని శుభ్రంగా కడిగి మెత్తని పేస్ట్ గా చేయాలి.అలాగే ఉల్లిపాయను ముక్కలుగా కట్ చేసి రసం తీసుకోవాలి. కరివేపాకు పేస్ట్ లో ఉల్లిపాయ రసం వేసి బాగా కలిపి పావుగంట పాటు అలా వదిలేయలి. ఇక ఆ తర్వాత ఈ మిశ్రమాన్ని తలకు బాగా పట్టించాలి.ఒక అరగంట అయ్యాక రెగ్యులర్ గా వాడే షాంపూతో తలస్నానం చేయాలి. ఈ విధంగా వారంలో రెండు సార్లు చేస్తూ ఉంటే తెల్ల జుట్టు ఈజీగా నల్లగా మారటమే కాకుండా జుట్టు రాలే సమస్య,చుండ్రు వంటి సమస్యలు కూడా తగ్గుతాయి. ఇక కరివేపాకు సహజసిద్ధంగా మెలనిన్ వర్ణద్రవ్యాన్ని మెరుగు పరచటంలో సహాయపడి జుట్టు ముదురు రంగులోకి మార్చి నల్లగా మారేలా చేస్తుంది.ఉల్లిపాయలో సల్ఫర్ అనేది ఉంటుంది. ఈ సల్ఫర్ జుట్టుకు చాలా మేలు చేస్తుంది. జుట్టు రాలకుండా జుట్టు చాలా ఒత్తుగా పెరిగేలా ప్రోత్సహిస్తుంది.ఇంకా అలాగే తెల్లజుట్టు సమస్యలను పరిష్కరిస్తుంది. తెల్ల జుట్టు నల్లగా మారటానికి ఎంతో సహాయపడుతుంది. అలాగే జుట్టుకు మంచి టోనర్ గా పనిచేస్తుంది.కాబట్టి ఖచ్చితంగా ఈ టిప్స్ పాటించండి. జుట్టుకు సంబంధించిన అన్ని రకాల సమస్యలని ఈజీగా తగ్గించుకోండి.

## ఆ గ్రహంలో ఇసుక వర్షం కురుస్తుందట..?



సాధారణంగా వర్షం అనేది ఎలా కురుస్తుందో అందరికీ తెలిసే ఉంటుంది.. వర్షం కురవడం గురించి తెలవకపోవడం ఏంటి బాసు.. పుట్టినప్పటినుంచి చూస్తూనే ఉన్నాం కదా..సముద్రంలో ఉన్న నీరు ఆవిరై ఇక మేఘాలుగా ఏర్పడతాయి. ఇక ఆ మేఘాల నుంచి వర్షం కురుస్తూ ఉంటుంది అన్న విషయం అందరికీ తెలుసు.. ఇక దీని గురించి కొత్తగా చెప్పుకోవాల్సిన అవసరం ఉంది అని అంటారా.. అయితే ఇప్పటివరకు కేవలం నీళ్లు మాత్రమే వర్షం రూపంలో కురుస్తుంది అనే విషయం అందరికీ తెలుసు. అవును అది కూడా నిజమే కదా. నీళ్లు కాకపోతే వర్షం రూపంలో రాళ్లు పడతాయా అంటారు ఎవరైనా.. కానీ ఇక్కడ మాత్రం నీటి వర్షం కురవదు. ఏకంగా ఇసుక వర్షం కురుస్తుంది. ఈ విషయం గురించి తెలిసి ప్రతి ఒక్కరు కూడా షాక్ అవుతున్నారు. అదేంటి ఇసుక వర్షం కురవడమా.. జీవితంలో ఇలాంటి మాట ఇప్పటివరకు వినలేదు. ఇలా ఇసుక వర్షం కురిసే ప్రాంతం ఎక్కడుంది అంటారా.. అయితే ఇలా ఇసుక వర్షం కురిసేది మన గ్రహంలో కాదు మరో గ్రహంలో. వినడానికి కాస్త ఆసక్తికరంగా మరింత విచిత్రంగా అనిపిస్తుంది కదా. భూమికి 200 కాంతి సంవత్సరాల దూరంలో ఉన్న ఓ గ్రహంలో ఇలా ఇసుక వర్షం కురుస్తుందట. వౌూజూ-107ఎ అనే గ్రహం లో మాత్రం నీటికి బదులు ఏకంగా మేఘాలు ఇసుకతో ఏర్పడతాయట. ఈ విషయాన్ని జేమ్స్ వెబ్ టెలిస్కోప్ ద్వారా పరిశోధకులు కనుగొన్నారు. ఇది కాస్త ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారిపోయింది. అయితే ఈ గ్రహ పరిణామం జుపిటర్ స్థాయిలో ఉంటే.. ద్రవ్యరాశి నెప్ట్యూన్ మాదిరి ఉంటుందట. దీంతో నీటి తరహాలోనే ఇక్కడ ఇసుక మేఘాలు ఏర్పడతాయట. ఇసుక మొత్తం మేఘాలలోకి చేరి మళ్ళీ వర్షం కురిసినట్లుగానే మేఘాలలో నుంచి ఇసుక ఉపరితలంపై పడుతుందట. ఏదేమైనా ఇసుక వర్షం కురిసే గ్రహం అంటే కాస్త విచిత్రంగానే ఉంది కదా.

## చలికాలంలో మైగ్రెన్ ఎఫెక్ట్..

**టెన్షన్ లేకుండా చెక్ పెట్టేయండిలా!**



వాతావరణ పరిస్థితులు.. ఆహారపు అలవాట్లు మారినప్పుడల్లా అనారోగ్య సమస్యలు వెంటాడుతూ ఉంటాయి. అందులోనూ చలికాలంలో వచ్చే సమస్యల గురించి చెప్పాల్సిన పని లేదు.వాతావరణం చల్లగా ఉంటుంది కాబట్టి.. జ్వరం, జలుబు, దగ్గు, కఫం వంటి సమస్యలతో పాటు చలికి మైగ్రేన్ కూడా వేధిస్తుంది. ఈ తల నొప్పి వస్తే.. అంత తొందరగా పోదు. ఈ తల నొప్పి కారణంగా ఏ పనిపై ఫోకస్ కూడా పెట్టలేం. దానికి తోడు ఇప్పుడున్న బిజీ లైఫ్ కి ఒత్తిడి కూడా పెరుగుతుంది. ఈ కారణం చేత కూడా మైగ్రేన్ వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఈ మైగ్రైన్ నొప్పి అనేది తలకు ఒక వైపు మాత్రమే వస్తుంది. ఈ రకమైన తల నొప్పి వస్తే అస్సలు భరించలేరు. ఈ మైగ్రేన్ నొప్పి పురుషుల్లో కంటే.. స్త్రీలలోనే ఎక్కువగా వస్తుంది. దీంతో మనిషి మనిషలో ఉండడు. దానికి ఇప్పుడున్న చలి కారణంగా ఇంకా ఎక్కువగా వస్తుంది. ఈ తల నొప్పి ఒక పూట వరకూ ఉంటుంది. ఈ మైగ్రేన్ ని తగ్గించాలంటే బెల్లం బాగా హెల్ప్ చేస్తుంది. ఈ మైగ్రైన్ తల నొప్పి ఎక్కువగా ఉన్నప్పుడు గోరు వెచ్చటి ఆవు పాలల్లో కొద్దిగా బెల్లం కలుపుకుని తాగాలి. ఇది తాగిన కొద్ది సేపటికే ఉపశమనం కలుగుతుంది. అలాగే అల్లం కూడా చాలా ఎఫెక్టీవ్ గా పని చేస్తుంది. మైగ్రేన్ ఎక్కువగా ఉన్నప్పుడు అల్లం రసంలో కొద్దిగా నిమ్మ రసం కలిపి తీసుకుంటే మంచి రిలీఫ్ నెస్ దొరుకుతుంది. అంతే కాకుండా నిద్ర లేమి సమస్యలు కూడా తగ్గిపోతాయి. ఇలా ఈ రెండు చిట్కాల్లో ఏది పాటించినా.. మైగ్రేన్ తల నొప్పి ఎగిరి పోతుంది.

# ఇదెక్కడి విడ్డూరం సామీ..

సగం బెడ్ అద్దె రూ.54 వేలు?

ప్రస్తుతం సోషల్ మీడియా ప్రతి ఒక్కరికి అందుబాటులోకి వచ్చిన నేపథంలో ప్రపంచ నలుమూలలో ఎక్కడ ఏం జరిగినా కూడా ఇట్టే తెలుసుకోగలుగుతున్నారు సోషల్ మీడియా జనాలు.ఈ క్రమంలోనే అరచేతిలో ఉన్న స్మార్ట్ ఫోన్ లోనే అటు ప్రపంచాన్ని మొత్తం చుట్టేయగలుగుతున్నారు అన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఎన్నో రకాల విషయాలు కూడా హాట్ టాపిక్ గా మారిపోతున్నాయ్.ఇక కొన్ని కొన్ని విషయాలు అయితే అందరిని ముక్కున వేలేసుకునేలా చేస్తూ ఉంటాయి అని చెప్పాలి. ఇప్పుడు వెలుగులోకి వచ్చిన ఘటన కూడా ఇలాంటి కొవలోకి చెందినదే. ఇంతకీ ఇప్పుడు హాట్ టాపిక్ గా మారిపోయిన అంశం ఏంటో తెలుసా? ఇంటి అద్దె.. అదేంటి ఇంటి అద్దె గురించి చర్చించుకోవడానికి పెద్దగా ఏముంటుంది అంటారా? సాధారణంగా ఎవరైనా సరే తమకంటూ ఒక ప్రత్యేకమైన నచ్చిన గది దొరికితే బాగుండని కోరుకుంటారు. కానీ ఇతరులతో బెడ్ షేర్ చేసుకునేందుకు ఎవరైనా రెంట్ కు తీసుకుంటారా. ఊరుకోండి బాస్ బెడ్ షేర్ చేసుకోవడం అంటే వినడానికి కంపరంగా ఉంది అంటారు ఎవరైనా. కానీ ఇక్కడ మాత్రం ఏకంగా బెడ్ షేర్ చేసుకోవడానికి కూడా రెంట్ కట్టాలి. అదికూడా అక్షరాల 54000. మన దగ్గర నెలకు ఇంత చెల్లించాము అంటే దేశంలోనే టాప్ సిటీలో పెద్ద ఇంట్లో అద్దెకు ఉండేందుకు అవకాశం ఉంటుంది. కానీ కెనడాలో మాత్రం ఈ మొత్తం రూమ్ షేర్ చేసుకోవడానికి మాత్రమే ఈ డబ్బులు సరిపోతాయి అని చెప్పాలి. టొరెంట్ లోని ఒక మహిళ పెట్టిన పోస్ట్ చూసి



ఏకంగా నైటిజన్స్ అందరూ కూడా నోరెళ్లపెడుతున్నారు. ఎందుకంటే ఏకంగా ఒక రూమ్ లో ఉన్న క్వీన్ సైజ్ బెడ్ షేర్ చేసుకోవడానికి నెలకు 900 కెనడియన్ డాలర్లు అంటే ఏకంగా భారత కరెన్సీలో 54 వేల రూపాయలు చెల్లించాలట. అయితే ఇక ఈ ఆఫర్ కి కొంత మంది ఓకే చెప్పడం కూడా గమనార్హం.

## డైనోసార్లు ఇంకా అంతరించిపోలేదా?

డైనోసార్.. ఈ పేరు చెప్తే చాలు ప్రతి ఒక్కరికి కూడా జురాసిక్ పార్క్ సినిమా గుర్తుకు వస్తూ ఉంటుంది. ఎందుకంటే డైనోసార్లు ఉన్నాయో లేవో అన్న విషయం ఎవరికీ తెలియదు.కానీ జురాసిక్ పార్క్ అనే సినిమా ద్వారా నిజంగానే డైనోసార్లు ఈ భూమి మీద బ్రతికాయని.. అవి ఎంతో భయంకరమైన జీవులు అన్న విషయం మాత్రం ప్రతి ఒక్కరికి అర్థమైంది. అంతేకాదు డైనోసార్ అంటే అందరిలో ఒక భయం కూడా మొదలైంది అని చెప్పాలి. ఇక అక్కడక్కడ జంతు ప్రదర్శనశాలలో కూడా డైనోసార్ బొమ్మలు కనిపిస్తూ ఉంటాయి. అయితే లక్షల సంవత్సరాల క్రితం డైనోసార్లు భూమిపైన ఉండేవని.. కానీ ఇప్పుడు ఆ జాతి మొత్తం అంతరించిపోయింది అంటూ చెబుతూ ఉంటారు. ఇందుకు సంబంధించి ఎన్నో ఆధారాలు కూడా ఉన్నాయి అంటూ శాస్త్రవేత్తలు చూపిస్తూ ఉంటారు అని చెప్పాలి. కానీ ఇప్పటికీ కూడా డైనోసార్లు బతికే ఉన్నాయి అంటే నమ్ముతారా.. ఊరుకోండి బాసు అటు శాస్త్రవేత్తలు లక్షల సంవత్సరాల క్రితమే డైనోసార్లు అంతమయ్యాయ్ అని చెబుతుంటే.. ఇప్పుడు ఉన్నాయ్ అంటారేంటి అంటారు ఎవరైనా. కానీ ఇప్పుడు కూడా డైనోసార్ల మనుగడకు సంబంధించిన విషయం ఒకటి హాట్ టాపిక్ గా మారిపోయింది. భూమి మీద అంతరించిపోయిన డైనోసార్లు మరో గ్రహంలో మాత్రం ఇంకా జీవించి ఉండే అవకాశం ఉంది అంటూ ఒక అధ్యయనంలో ఆసక్తికర విషయం వెలుగులోకి వచ్చింది. భూమికి దూరంగా ఉన్న ఇతర గ్రహాలపై డైనోసార్లు ఉండే ఛాన్స్ ఉందని ఇక భూమిపై ఉన్న పరిశోధకులు టెక్నాలజీతో వాటిని గుర్తించొచ్చు అంటూ ఈ అధ్యయనం పేర్కొంది. అయితే డైనోసార్లు జీవించినప్పుడు భూమిపై అత్యధికంగా 30% ఆక్సిజన్ ఉండేదని.. ప్రస్తుతం ఆక్సిజన్ శాతం 21 శాతంగా ఉంది చెబుతున్నారు శాస్త్రవేత్తలు. కాగా ఈ అధ్యయానంకు సంబంధించిన అన్ని విషయాలు కూడా రాయల్ ఆస్ట్రోనామికల్ సొసైటీ జర్నల్ లో ప్రచురితమైంది.



## చెప్పులు లేకుండా నడిస్తే ప్రయోజనాలు..!

చెప్పులు లేకుండా నడవాలంటే చాలా ఇబ్బందిగా ఉంటుంది. బయటనే కాదు ఇప్పుడు ఇంట్లో కూడా చెప్పులు వేసుకుని నడుస్తున్నారు. కాళ్లకు ఏమైనా గుచ్చుకుంటాయని భయంతో సాధారణంగా చెప్పులు వేసుకుంటారు. ఇప్పుడంటే రకరకాల చెప్పులు వచ్చాయి కానీ.. పూర్వం అయితే ఎక్కడికైనా.. ఎంత దూరం అయినా చెప్పులు లేకుండానే నడిచేవారు. నడక ఆరోగ్యానికి మంచిదే కానీ.. చెప్పులు లేకుండా నడిస్తే ఇంకా మంచిదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. కాస్త జాగ్రత్తగా చూసుకుని చెప్పులు లేకుండా వాకింగ్ చేస్తే ఇంకా మంచిదని అంటున్నారు. ఇలా చెప్పులు లేకుండా నడిచే పద్దతినే గ్రౌండింగ్ అని అంటారు. చెప్పులు లేకుండా నడవడం వల్ల ఎలాంటి ప్రయోజనాలు ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందాం. కాళ్లకు చెప్పులు లేకుండా నడవడం వల్ల భూమిలో ఉండే పాజిటివ్ శక్తి అనేది.. శరీరంతో కనెక్ట్ అవుతుంది. దీని వల్ల శరీరంలో ఉండే చక్రాలు అనేవి ఉత్తేజితం అవుతాయి. అంతే కాకుండా మనలో కొత్త శక్తి ప్రవహించిన భావన కలుగుతుంది. కాళ్లకు చెప్పులు లేకుండా నడవడం వల్ల అరికాళ్లలో ఉండే నరాల మీద ఒత్తిడి పడినప్పుడు.. రక్త ప్రసరణ అనేది సాఫీగా జరుగుతుంది. ఇది గుండె ఆరోగ్యానికి చాలా మంచిదని నిపుణులు వెల్లడిస్తున్నారు.చెప్పులు లేకుండా నడవడం వల్ల ఒత్తిడి, మానసిక ఆందోళనతో పాటు నిద్ర లేమి సమస్యలు కూడా దూరం అవుతాయని ఆరోగ్య నిపుణులు పేర్కొన్నారు. ఎక్కువగా ఒత్తిడి, డిప్రెషన్ కు గురయ్యే వాళ్లు చెప్పులు లేకుండా పచ్చని గడ్డిపై నడిస్తే మరింత మంచిదని చెబుతున్నారు. చెప్పులు లేకుండా నడవడం వల్ల కాళ్లలో ఉండే నరాలు వేగంగా కదులుతాయి. దీని కారణంగా రక్త ప్రసరణ సాఫీగా జరుగుతుంది. శరీరంలో పాదాల కండరాలు సున్నితంగా ఉంటాయి. ఇలా చెప్పులు లేకుండా నడవడం వల్ల అవి బలంగా తయారవుతాయి. అంతే కాకుండా తరచుగా కాళ్ల నొప్పులు, తిమ్మిర్లు వంటి సమస్యలతో ఇబ్బంది పడేవారు చెప్పులు లేకుండా నడిస్తే ఉత్తమం.అయితే పాదాలకు చెప్పులు లేకుండా నడిచే క్రమంలో దెబ్బలు ఎక్కువగా తగిలే అవకాశం ఉంది. కాబట్టి జాగ్రత్తగా పరిసరాలు పరిశీలించుకుని నడవాలి. కస్త పరిసరాలు శుభ్రంగా ఉన్న ప్రదేశంలో నడిస్తే మంచిది. మొదట ఓ పది నిమిషాల పాటు చెప్పులు లేకుండా నడవడం ప్రాక్టీస్ చేస్తే ఆ తర్వాత అలవాటు అవుతుంది.



# న్యుమోనియా కేసులపై చైనా కీలక ప్రకటన..

కరోనా మహమ్మారి మిగిల్చిన విషాదం ఎలాంటిదో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఈ మాయదారి రోగం సృష్టించిన భీకర పరిస్థితులు ఇప్పటికీ కళ్ల ముందు కనిపిస్తూనే ఉన్నాయి. ఇదిలా ఉంటే ప్రపంచాన్ని వణికించిన కరోనా పుట్టిల్లు అయిన చైనాలో మరో ప్రమాదకర వ్యాధి కలవరపెడుతోంది. ప్రస్తుతం చైనాలో చిన్నారుల్లో అంతుచిక్కని న్యుమోనియా కలవరపెడుతోంది. చైనాలో ఆసుపత్రుల్లో చిన్నారులతో పేరెంట్స్ బారులు తీరుతున్నారు. ఈ దృశ్యాలు చూస్తుంటే మళ్లీ కరోనా రోజులు గుర్తొస్తున్నాయి. శ్వాసకోశ సంబంధిత వ్యాధులతో పాటు, జ్వరం, ఉపిరితిత్తుల ఇన్‌ఫెక్షన్‌తో చిన్నారులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ అంతు చిక్కని వ్యాధి వ్యాప్తి చెందకుండా పాఠశాలలను యాజమాన్యాలు తాత్కాలికంగా మూసివేశాయి. ఇక ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా ఈ సమస్యపై దృష్టిసారించింది. ఉత్తర చైనాలో ఎక్కువగా ఈ కేసులు నమోదవుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యూహెచ్‌వో) అలర్ట్ అయ్యింది. అంతు చిక్కని ఈ వ్యాధికి సంబంధించిన పూర్తి వివరాలను తెలియజేయాలని చైనాను కోరింది. జబ్బు లక్షణాలు, అనారోగ్యానికి గురవుతున్న చిన్నారులుండే ప్రాంతాల వివరాలు ఇవ్వాలని అధికారులను అడిగింది. అలాగే, ఈ జబ్బు వ్యాప్తి చెందకుండా చైనా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపింది. ఇదిలా ఉంటే ప్రపంచ ఆరోగ్య సంస్థ అడిగిన ప్రశ్నకు చైనా అధికారులు స్పందించారు. చైనాలో నమోదవుతోన్న న్యూమోనియా కేసుల్లో ఎలాంటి అసాధారణమైన లేదా కొత్త వ్యాధికారకాలను గుర్తించలేదని అధికారులు వివరించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ అడిగిన ప్రశ్నకు బదులుగా ఈ సమాధానం ఇచ్చారు. అక్టోబర్ నెల నుంచి చైనాలో చిన్నారుల్లో పెరుగులోన్న శ్వాసకోశ వ్యాధుల పెరుగుదలకు సంబంధించి ప్రపంచ ఆరోగ్య సంస్థ చైనీస్ నిఘా వ్యవస్థల నుంచి సేకరించిన డేటాను పర్యవేక్షిస్తోంది. అయితే మరింత సమాచారం కోసం చైనాను అధికారికంగా అభ్యర్ధన చేసినట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ బుధవారం తెలిపింది. ఈ నేపథ్యంలోనే తాజాగా చైనా ఈ విషయాన్ని వెల్లడించింది. చైనీస్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ అండ్ బీజింగ్ చిల్డ్రన్స్ హాస్పిటల్‌తో గురువారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించినట్లు ఔనూ తెలిపింది. అసాధారణమైన వ్యాధికారక లేదా అసాధారణమైన క్లినికల్ ప్రెజెంటేషన్‌లను గుర్తించలేదని చైనీస్ అధికారులు తెలిపారు. అయితే సాధారణ కారకాల వల్ల శ్వాసకోశ వ్యాధుల్లో పెరుగుదల ఉందని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపింది. చైనాలో జరుగుతోన్న పరిస్థితులను నిశితంగా పర్యవేక్షిస్తున్నట్లు, చైనాలోని అధికారులతో ఈ విషయమై ఎప్పటికప్పుడు మాట్లాడుతున్నట్లు ఔనూ అధికారులు తెలిపారు. ఇదిలా ప్రస్తుతానిని చైనాకు వెళ్లే ప్రయాణికుల కోసం ఎలాంటి నిర్దిష్ట నిబంధనలు విధించలేదని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపింది. అయితే శ్వాసకోస సంబంధిత వ్యాధులతో ఇబ్బందిపడుతోన్న వారికి దూరంగా ఉండాలని, మాస్క్‌ను కచ్చితంగా వాడాలని సూచిస్తున్నారు. ఇదిలా ఉంటే చైనాలో కోవిడ్ 19 వైరస్ వెలుగులోకి వచ్చి నాలుగేళ్లు గడుస్తోన్న తరుణంలో ఇప్పుడీ కేసులు పెరుగుతుండడం ఆందోళన కలిగిస్తోంది.

# థైరాయిడ్ సమస్యకు పరిష్కారముందా

ఆధునిక జీవన విధానంలో ఎదురయ్యే వివిధ రకాల సమస్యల్లో అతి ముఖ్యమైంది థైరాయిడ్. థైరాయిడ్ కారణంగా చాలారకాల వ్యాధులు చుట్టుముడుతుంటాయి. ఎందుకంటే శరీరంలోని వివిధ రకాల పనుల్ని నియంత్రించేది థైరాయిడ్ నే. అందుకే థైరాయడ్ విషయంలో జాగ్రత్తగా ఉండాలి. మనిషి శరీరంలో అంతర్గతంగా ఏదైనా సమస్య తలెత్తిందంటే అది ఏదో ఒక రూపంలో బయటపడుతుంటుంది. అంటే తరచూ మనకు ఎదురయ్యే జ్వరాలు, వివిధ రకాల నొప్పులు, అలసట, నీరసం వంటివి సాధారణంగా వచ్చేవి కావు. శరీరంలో అంతర్గతంగా సమస్య తలెత్తితే కన్పించే లక్షణాలే. ఆ లక్షణాల్ని బట్టి సమస్య ఏంటనేది గుర్తించగలిగితే సకాలంలో చికిత్స సాధ్యమౌతుంది. అదే విధంగా థైరాయిడ్ సమస్యను కూడా సకాలంలో గుర్తించగలగాలి. థైరాయిడ్ అనేది ఓ గ్రంధి. మనిషి శరీరంలో మెడ భాగంలో లోపల సీతాకోకచిలుక ఆకారంలో ఉంటుంది. మనిషి శరీరానికి అవసరమైన హార్మోన్ల విడుదల ఈ గ్రంధి చేసే పని. ఈ గ్రంధిలో సమస్య ఏర్పడితే హార్మోన్ల విడుదలపై ప్రభావం పడి..వివిధ రకాల సమస్యలు ఏర్పడతాయి.సాధారణంగా థైరాయిడ్ సమస్య ఉంటే శరీరం పనితీరు కూడా ప్రభావితమౌతుంది. ఆహారపు అలవాట్లను క్రమబద్ధీకరించుకుంటే థైరాయిడ్ గ్రంథిలో తలెత్తే సమస్యను సరిచేయవచ్చు. అంటే థైరాయిడ్ సమస్యను దూరం చేయవచ్చు. థైరాయిడ్ సమస్య నుంచి గట్టెక్కేందుకు ఏయే పదార్ధాలు తీసుకోవాలో, ఏవి తీసుకోకూడదో తెలుసుకుందాం.. యాపిల్‌లో ఉండే పేక్టిన్ అనే ఫైబర్ థైరాయిడ్ హార్మోన్‌ను సమతుల్యం చేయడంలో దోహదపడుతుంది. రోజూ యాపిల్ తినడం వల్ల థైరాయిడ్ సమస్య తగ్గుతుంది. థైరాయిడ్ సమస్యకు చెక్ చెప్పాలంటే మరో అద్భుతమైన ఆహారం బ్రౌన్ రైస్. ఇందులో ఆరోగ్యానికి అవసరమైన సెలేనియం, జింక్, ఐరన్ పుష్కలంగా ఉంటాయి. డ్రై ఫ్రూట్స్ కూడా థైరాయిడ్ సమస్యకు మంచి పరిష్కారం. బాదం, వాల్ నట్స్, బ్రెజిల్ నట్స్ వంటివి వారంలో కనీసం 4-5 సార్లు తీసుకుంటే థైరాయిడ్ వంటి సమస్యల్ని దూరం చేయవచ్చు. పెరుగులో ఉండే ప్రో బయోటిక్స్ ప్రేవుల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. అదే సమయంలో థైరాయిడ్ సమస్యను నియంత్రించడంలో ఉపయోగపడతాయి. కాలిఫ్లవర్, బ్రోకలి, అరటి వంటి



క్రూసిఫెరోస్ కూరగాయలకు థైరాయిడ్ రోగులు దూరంగా ఉండాలి. ఇవి థైరాయిడ్ సమస్యను మరింత పెంచుతాయి. అందుకే మీ డైట్‌లో ఇవి లేకుండా చూసుకోవాలి. గ్లూటెన్ అనేది థైరాయిడ్ సమస్యను పెంచుతుంది. అందుకే గ్లూటెన్ ఉండే పదార్ధాలను డైట్‌కు దూరంగా ఉంచడం మంచిది. రోజూ నిర్ణీత సమయంలో వ్యాయామం చేయడమే కాకుండా ఒత్తిడి లేని జీవనశైలిని అలవర్చుకోవాలి.

## అల్లం టీ వల్ల ఇన్ని ఉపయోగాలా.!



చాలా మందికి ఉదయాన్నే వేడివేడిటీ గొంతులో పడితే కానీ మనసు ఊరుకోదు.. ఉత్సాహంగా కూడా పనిచేస్తారు కూడా.. దీనిలో పుష్కలంగా ఉండే విటమిన్ సి, మెగ్నీషియం, మినరల్స్ శరీరానికిఎంతో మేలు చేస్తాయి. ప్రయాణాలలో కడప తిప్పే వారికి వాంతులు అయ్యే వారికి ఈ అల్లం టీ చాలా బాగా ఉపశమనం కలిగిస్తుంది. కడుపుబ్బరం గ్యాస్ సమస్యలతో ఇబ్బంది పడేవారు కి కూడా ఈ అల్లం టీ చాలా మంచిది. ముఖ్యంగా మహిళలు పీరియడ్స్ సమయంలో ఎదుర్కొనే సమస్యలకు అల్లం టీ దివ్య ఔషధముల పనిచేస్తుంది. అప్పుడు వచ్చిన నొప్పిదూరం అవుతుంది.. దీనిని రోజు తాగితే మరీ మంచిది. 40,ఏళ్లు దాటిన వ్యక్తులకు నడుము నొప్పి కీళ్ల నొప్పులు వస్తుంటాయి. అలాంటి వారు కూడా అల్లం టీ తాగవచ్చు. జలుబు, జ్వరం ఉన్నవారు అల్లం టీ తాగాలి. మెరుగైన రక్తప్ర ప్రసరణకు అల్లం టీ బాగా పనిచేస్తుంది. శరీరంలోని రోగనిరోధక శక్తిని పెంపొందిస్తుంది. శరీరం ఒత్తిడికి గురి అయినప్పుడు మానసిక ప్రశాంతతను కలిగిస్తుంది. చెడు కొలెస్ట్రాల్ ను దూరం చేసి గుండె సంబంధిత సమస్యలు రాకుండా నివారిస్తుంది. సీజనల్ వ్యాధులకు అల్లం టీ తో చెక్ పెట్టవచ్చు. జలుబు, ఒళ్ళు నొప్పులు, జ్వరం వంటి సమస్యలకు అల్లం టీ అద్భుతంగా పనిచేస్తుంది. అధిక బరువును తగ్గించే శక్తి కూడా అల్లం టీ కి ఉంది. దూరం చేసి గుండె సంబంధిత సమస్యలు రాకుండా నివారిస్తుంది. మానసిక ప్రశాంతత కోసం అల్లం టీ ని తీసుకుంటే ఉపయోగముంటుంది%ా% దీంతో కూరలకు చక్కని రుచి వస్తుంది. అయితే రుచికే కాదు.. ఆరోగ్యకరమైన ప్రయోజనాలను అందించడంలోనూ అల్లం ఎంతగానో ఉపయోగపడుతుంది. అల్లం లేకుండా మనం తయారు చేసే కూరలు తక్కువ ఉంటాయి. ఓన్లీ కర్రీస్ లో వేసుకోవడమే కాకుండా మనం అల్లం కషాయం తీసుకోవడం అట్లాగే పౌడర్ ఎక్కడైనా యూస్ చేయడం టీలోఅల్లం యూస్ చేయడం ఇలా రకరకాల ఫామ్స్ లో మనం అల్లం యూస్ చేసుకుంటూ ఉంటాము. ఏ రకంగా వాడినా సరే అల్లంకి చాలా బెనిఫిట్స్ ఉన్నాయి. ఆ వర్క్ అవుట్ చేసినప్పుడు వచ్చే మజిలిస్ పెయిన్స్ నుంచి రికవరీ రావడానికి కూడా అల్లం అనేది రెగ్యులర్గా డైట్ లో ఆడ్ చేసుకుంటే మంచిది.రోజు వేడినీటిలో అల్లం నిమ్మరసం తేనె మిశ్రమాలు కలిపి తీసుకున్న ఫలితం ఉంటుంది. తేనలో కొన్ని అల్లం రసం చుక్కల్ని వేసి ఓ మిశ్రమంగా కలిపి తీసుకుంటే జలుబు దగ్గు, నుంచి ఉపశమనం కలుగుతుంది.మహిళలు అల్లం టీ తాగితే ఉత్తమం. అలాగే రోగ నిరోధక శక్తి కూడా అల్లం టీతో పెరుగుతుంది. అల్లం మంచి యాంటీ ఆక్సిడెంట్ గా పని చేస్తుంది. చల్లని వాతావరణంలో తీసుకోవడం వల్ల శరీరంలో వేడి కలుగుతుంది..

## వేప రసం తాగడం ఎన్ని లాభాలో



ఆరోగ్య ప్రధాయినిగా వేప చెట్టును పరిగణిస్తూ ఉంటారు. ఎందుకంటే వేపాకులు, బెరడు, వేప పువ్వు, వేప నూనె ఇలా వేప చెట్టుకు సంబంధించిన ప్రతి ఒక్కటి కూడా వివిధ రోగాలకు మెడిసిన్ గా పనిచేస్తూ ఉంటుంది. అలాగే చాలామంది ఆయుర్వేదంలో కూడా వీటిని మెడిసిన్ తయారీలో ఉపయోగిస్తూ ఉంటారు. అయితే చర్మవ్యాధులు అజీర్తి, జుట్టు సమస్యలు, దంత సమస్యలు ఇలా ఎన్నో రకాల ఆరోగ్య సమస్యలకు వేపచెట్టు చాలా ప్రధాన ఆధారం. అయితే ప్రతిరోజు వేపరసం తాగడం వలన ఎన్నో రోగాలు పరారవుతాయని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే వేప ఆకులలో యాంటీ ఫంగల్, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉంటాయి. కాబట్టి ప్రతి రోజు ఉదయాన్నే లేచి కాళీ కడుపుతో వేపరసాన్ని తాగడం వలన కడుపులోని మలినాలు అన్ని తొలగిపోతాయి. ఇంకా మలబద్ధకం సమస్య కూడా తగ్గిపోతుంది. ఇక పేగులకు ఏమైనా ఇన్ఫెక్షన్ ఉన్నా కూడా వాటిని వేప నివారిస్తుంది. అంతేకాకుండా ఆ వివిధ రకాల క్యాన్సర్ రోగాల బారిన పడకుండా కూడా చూస్తుంది. అయితే ఇది గ్యాస్, ఉబ్బరం లాంటి సమస్యలను కూడా తగ్గించి జీర్ణశక్తిని కూడా మెరుగుపరుస్తుంది. అంతేకాకుండా ఇది రోగ నిరోధక శక్తిని కూడా పెంచుతుంది.ఇక శరీరంలోని టాక్సిన్ లను బయటకు పంపించడంలో కూడా చాలా సహాయపడుతుంది. ఇక నోటి ఆరోగ్యాన్ని కూడా ఇది కాపాడుతుంది. అయితే నోటి దుర్వాసన, నోటి పుండ్లు లాంటి సమస్యలను దూరం చేయడానికి వేప పుల్లతో పళ్ళు తోమడం చాలా మంచిది. ఎందుకంటే ఇందులో యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు ఉన్నాయి. ఇవి చర్మం కు కూడా చాలా ఉపయోగపడతాయి. చర్మంపై ఏర్పడే దద్దుర్లు, మొటిమలు లాంటివి ఇవి తగ్గిస్తుంది. ఇక అన్నింటికంటే ముఖ్యంగా షుగర్ వ్యాధిగ్రస్తులకు వేప రసం చాలా మేలు చేస్తుంది. షుగర్ వ్యాధితో బాధపడుతున్న వారు షుగర్ లెవెల్స్ ను కంట్రోల్ చేయడానికి ఖాళీ కడుపుతో ఉదయాన్నే వెపరసం తాగడం చాలా మంచిది. ఇది షుగర్ లెవెల్స్ ను నియంత్రిస్తాయి.

# క్యారెట్‌తో క్యాన్సర్ దూరం..

నిత్యం తీసుకునే ఆహారంలో కురగాయలు, పండ్లు మాత్రమే కాక దుంపలు కూడా ఉండాలి. అప్పుడే ఆరోగ్యం మెరుగ్గా ఉంటుంది, అన్ని రకాల సమస్యలు దూరంగా ఉంటాయి.పండ్లు, కురగాయల మాదిరిగానే దుంపలు కూడా శరీరానికి కావాల్సిన అన్ని రకాల పోషకాలను కలిగి ఉంటాయి. ఇలాంటి పోషకాలను కలిగి ఉన్న దుంపల్లో క్యారెట్లు ప్రముఖమైనవి. అందుకే ఫిట్‌నెస్ సాధించాలనుకునేవారు పచ్చి క్యారెట్లు లేదా క్యారెట్ జ్యూస్ కూడా తాగుతుంటారు. క్యారెట్ తీసుకోవడం వల్ల శరీరానికి ఎన్నో రకాల ప్రయోజనాలు చేకూరతాయి. ఇంతకీ అవేమిటో ఇప్పుడు తెలుసుకుందాం.. క్యాన్సర్ నిరోధిని: క్యారెట్‌లో ఉండే విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు రోగనిరోధక శక్తిని మెరుగుపరిచి, అన్ని రకాల వ్యాధుల నుంచి రక్షణ కల్పిస్తాయి. అంతేకాక ఇందులోని కెరోటినాయిడ్స్, ఆంథోసైనిన్స్ క్యాన్సర్ నిరోధకాలుగా పనిచేసి ఈ వ్యాధి ప్రమాదాన్ని తగ్గిస్తాయి. మెరుగైన కంటి చూపు: ఎన్నో విటమిన్లను కలిగిన క్యారెట్ కంటి ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. క్యారెట్‌లోని బీటా కెరోటిన్ శరీరంలో విటమిన్ ఎ స్థాయిని పెంచి కంటిచూపును మెరుగు పరుస్తుంది.మెరుగైన జీర్ణవ్యవస్థ: క్యారెట్‌ని తీసుకోవడం వల్ల జీర్ణ వ్యవస్థ సక్రమంగా పనిచేస్తుంది. ఇందులోని ఫైబర్ కారణంగా ఫలితంగా మలబద్ధకం, అజీర్తి, కడుపు మంట, ఎసిడిటీ వంటి అన్ని రకాల కడుపు సమస్యలు తొలగిపోతాయి.షుగర్ కంట్రోల్: క్యారెట్‌లోని ఫైబర్ జీర్ణసమస్యలనే కాక రక్తంలోని షుగర్ లెవెల్స్‌ను క్రమబద్ధీకరించడంలో కూడా పనిచేస్తుంది. ఈ కారణంగానే డయాబెటీస్ ఉన్నవారు తప్పనిసరిగా క్యారెట్ లేదా క్యారెట్ జ్యూస్ తాగాలని నిపుణులు చెబుతుంటారు. బలమైన ఎముకలు: బోలు ఎముకల సమస్యను తొలగించేందుకు శరీరానికి అవసరమైన విటమిన్ కె, కాల్షియం, ఫాస్ఫరస్ వంటి అనేక పోషకాలు క్యారెట్



ద్వారా లభిస్తాయి. ఈ పోషకాలు ఎముకలను బలోపేతం చేయడమే కాక వాటి సాంద్రతను కూడా పెంచుతాయి. రక్తహీనత దూరం: చాలా మంది యువతులు, గర్భిణీలకు ఎదురయ్యే సర్వసాధారణ సమస్య రక్తహీనత, అంటే శరీరానికి సరిపడినంత రక్తం లేకపోవడం. ఈ సమస్య ప్రాణాంతక పరిస్థితులకు కూడా దారితీయగలదు. ఈ క్రమంలో రక్తహీనతను దూరం చేసుకునేందుకు క్యారెట్ తీసుకోవచ్చు. క్యారెట్‌లో ఉండే ఐరన్ రక్త కణాల ఉత్పత్తిని మెరుగుపరిచి, రక్తహీనతను దూరం చేస్తుంది.

## చీజ్ ఆరోగ్యానికి ఎంత మంచిదంటే..?

చీజ్ తో తయారు చేసే ఆహార పదార్థాలు ఎంతో రుచిగా ఉంటాయి. ఇంకా అలాగే చీజ్ కూడా మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. చీజ్ ను తగిన మోతాదులో తీసుకోవడం వల్ల మనం చాలా ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. ఈ చీజ్ ను మితంగా తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. చీజ్ లో క్యాల్షియం చాలా ఎక్కువగా ఉంటుంది. ఇది ఎముకలను



ధృడంగా ఇంకా ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. చీజ్ ను తీసుకోవడం వల్ల ఎముకలు గుళ్లబారడం ఇంకా ఎముకల పగుళ్లు వంటి సమస్యలు రాకుండా ఉంటాయి.చీజ్ లో ప్రోటీన్ అనేది ఎక్కువగా ఉంటుంది. కండరాలను ఆరోగ్యంగా ఉంచడంలో, దేహ పుష్టికి ప్రోటీన్ అనేది ఎంతో సహాయపడుతుంది. అంతేకాకుండా చీజ్ లో విటమిన్ బి12, విటమిన్ ఎ, ఫాస్ఫరస్ ఇంకా జింక్ వంటి ఎన్నో పోషకాలు ఉన్నాయి. ఇవి సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించడంలో, శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచడంలో, చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో ఇలా చాలా రకాలుగా సహాయపడతాయి. అలాగే బరువు తగ్గడంలో కూడా చీజ్ మనకు సహాయపడుతుంది. ఈ చీజ్ లో క్యాలరీలు, ప్రోటీన్, కొవ్వు పదార్థాలు ఎక్కువగా ఉన్నప్పటికి దీనిని కొద్ది మోతాదులో తీసుకోగానే కడుపు నిండిన భావన కలుగుతుంది.ఇంకా చీజ్ ను తీసుకోవడం వల్ల త్వరగా ఆకలి వేయకుండా ఉంటుంది. అందువల్ల మనం ఇతర ఆహారాలను తక్కువగా తీసుకుంటాము.ఇంకా అలాగే కొన్ని రకాల చీజ్ లు ప్రోబయాటిక్స్ ను ఎక్కువగా కలిగి ఉంటాయి. ఇవి పొట్ట ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఇంకా జీర్ణక్రియ సాఫీగా సాగేలా చేయడంలో దోహదపడతాయి. ఈ విధంగా చీజ్ మన ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుందని దీనిని తగిన మోతాదులో తీసుకోవడం వల్ల మనం సంపూర్ణ ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.కాబట్టి ఖచ్చితంగా చీజ్ ని తినండి. అనేక ఆరోగ్య ప్రయోజనాలని పొందండి.

## బీర్ తాగడం వల్ల కిడ్నీలో రాళ్లు తొలగిపోతాయా?



కిడ్నీలో రాళ్లుంటే బీరు తాగితే కరిగిపోతాయని కొన్ని సార్లు వింటుంటాం. ఇది ఎంత వరకు నిజం. బీర్ రాళ్లను కరిగిస్తుందా, రాళ్ళను పగొలగొట్టి వాటిని బయటకు పంపుతుందా? కానీ ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఇది అతిపెద్ద అపోహ. కిడ్నీ మన శరీరంలో చాలా ముఖ్యమైన భాగం. ఇది మన శరీరంలోని టాక్సిన్స్‌ని తొలగించడానికి పని చేస్తుంది. కిడ్నీలో రాళ్ల వల్ల నొప్పి వస్తోందని, చాలా మంది ఆ రాళ్లను తొలగించుకోవడానికి బీరు తాగడం ప్రారంభిస్తారు. ఇప్పుడు బీర్ తాగడం వల్ల కిడ్నీలో రాళ్ల సమస్య తీరుతుందా అనే ప్రశ్న తలెత్తుతోంది. మరి ఈ విషయంలో అసలు నిజం ఏంటో ఇక్కడ తెలుసుకుందాం. ఇది కేవలం అపోహ మాత్రమేనని నిపుణులు చెబుతున్నారు. దీనికి సంబంధించి శాస్త్రీయ ఆధారం లేదు. అధ్యయనం ప్రకారం, బీర్ ఒక ఆల్కహాలిక్ డ్రింక్. ఇది ఒక మూత్రవిసర్జన, దీనిని తాగినప్పుడు సాధారణం కంటే ఎక్కువ మూత్రం ఉత్పత్తి అవుతుంది, ఇది చిన్న రాళ్లను బయటకు తీయడంలో సహాయపడుతుంది, అయితే ఇది ఇప్పటివరకు ఏ అధ్యయనంలో నిరూపించబడలేదు, అందుకే డాక్టర్ రోగికి బీర్ తాగమని సలహా ఇవ్వడు. సిఫార్సు చేయబడదు. రోగి కిడ్నీలో రాళ్ళను తొలగించడానికి ప్రయత్నిస్తున్నప్పుడు బీర్ తాగడం ప్రారంభిస్తే, దాని పర్యవసానాలు తీవ్రంగా ఉండవచ్చు, అది వ్యసనానికి గురయ్యే ప్రమాదాన్ని పెంచుతుంది, అయితే ఎక్కువ బీర్ తాగడం వల్ల మీ శరీరంపై ప్రతికూల ప్రభావం చూపే డీహైడ్రేషన్ కూడా వస్తుంది, మీ మూత్రపిండాలు దెబ్బతింటాయి. అయితే, మద్యం ఏ సందర్భంలోనైనా హానికరం. రెగ్యులర్ బీర్ తాగేవారిలో ఆక్సలేట్ కిడ్నీలో రాళ్లు ఏర్పడే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. రక్తాన్ని శుద్ధి చేయడం, మూత్రాన్ని వడపోత చేయడం, తద్వారా వ్యర్థాలను బయటకు నెట్టివేయడం కిడ్నీల పని, అయితే ఆహారంలో క్యాల్షియం, పొటాషియం, మినరల్స్ అధికంగా ఉండటం వల్ల కిడ్నీల నుంచి వ్యర్థ పదార్థాలు పూర్తిగా తొలగిపోవు. తరువాత, ఈ వ్యర్థ పదార్థాలు క్రమంగా పేరుకుపోతాయి మరియు రాళ్ల రూపాన్ని తీసుకుంటాయి, దీనిని వైద్య భాషలో కిడ్నీ స్టోన్ అంటారు.

## వెల్లుల్లి పరిమితి దాటి తింటే అనారోగ్య సమస్యలు తప్పవు

వెల్లుల్లిని ఆయుర్వేదం ప్రకారం సర్వ రోగ నివారిణిగా పిలుస్తారు. ముఖ్యంగా వెల్లుల్లి లేకుండా ఏ భారతీయ వంటకం ఉండదంటే అతిశయోక్తి కానేకాదు. వెల్లుల్లి కేవలం రుచి కోసమే కాకుండా..ఆరోగ్యపరంగా కూడా చాలా లాభదాయకం. ప్రతి భారతీయుని కిచెన్‌లో తప్పకుండా లభించే పదార్థం వెల్లుల్లి, సాధారణంగా వెల్లుల్లిని తాలింపు కోసం లేదా వంటల రుచి కోసం ఉపయోగిస్తుంటారు. అయితే అంతకుమించిన ఆరోగ్య ప్రయోజనాలు వెల్లుల్లిలో దాగున్నాయి. అందుకే తల్లి చేసే మేలు వెల్లుల్లి కూడా చేయదంటారు. కానీ వెల్లుల్లిని మోతాదుకు మించి తినకూడదంటారు. పరిమితి దాటితే వెల్లుల్లితో అనర్థాలే ఎక్కువ. ఆ వివరాలు మీ కోసం..వెల్లుల్లిని ఆయుర్వేద శాస్త్రంలో ఆరోగ్య ఖజానాగా పిలుస్తారు. ఎందుకంటే వెల్లుల్లిలోని పోషక పదార్థాలు చాలా ఎక్కువ. ఇందులో విటమిన్ బి1, కాల్షియం, కాపర్, పొటాషియం, ఫాస్పరస్, ఐరన్ వంటి న్యూట్రియంట్లు ఉన్నాయి. అయితే మోతాదు దాటకూడదు. వెల్లుల్లి మోతాదు దాటి తినడం వల్ల ఛాతీలో మంట సమస్య ఏర్పడుతుంది. దీనికి కారణం వెల్లుల్లిలో ఎసిడిక్ కాంపౌండ్ ఎక్కువగా ఉండటం. ఈ మంట చాలా సందర్భాల్లో భరించలేకుండా ఉంటుంది.వెల్లుల్లితో రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. అందుకే లో బీపీ రోగులు వెల్లుల్లి తీసుకోకూడదు. వెల్లుల్లి అతిగా తీసుకుంటే హైపర్ టెన్షన్ సమస్య ఏర్పడవచ్చు. శరీరంలో విపరీతమైన అలసట ఉంటుంది. వెల్లుల్లి స్వభావం వేడి చేసేది కావడంతో వేసవిలో వెల్లుల్లికి దూరంగా ఉండాలి. చలి సంబంధిత సమస్యలున్నప్పుడు వెల్లుల్లి తినడం చాలామందికి అలవాటు. ఆరోగ్యానికి ఎంతమంచిదైనా సరే రోజుకు 1-2 రెమ్మలకు మించి తినకూడదు. అదే పనిగా వెల్లుల్లి తింటే నోటి దుర్వాసన కూడా వస్తుంది.

# రిటైర్మెంట్ ప్రకటించనున్న రోహిత్ శర్మ




టీ20 వరల్డ్ కప్ ముగిసిన అనంతరం టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ పొట్టి ఫార్మాట్‌కు రిటైర్మెంట్ ప్రకటించనున్నట్లు తెలుస్తోంది. భవిష్యత్ కెప్టెన్‌గా హార్దిక్ పాండ్యను ఎంపిక చేయనున్నట్లు సమాచారం. అలాగే ప్రపంచకప్‌కు ఎంపిక చేసిన జట్టులో హార్దిక్‌కు చోటు దక్కాలని సెలక్టర్లపై బీసీసీఐ ప్రత్యేక ఒత్తిడి తీసుకువచ్చిందని జాతీయ మీడియాలో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి.ల రోహిత్ రిటైర్మెంట్ గురించి నేషనల్ మీడియాలో వస్తున్న కథనాల ప్రకారం.. టీ20 ఫార్మాట్‌కు రోహిత్ గుడ్‌బై చెప్పనున్నాడు. మరికొన్ని రోజుల్లో టీ20 వరల్డ్ కప్ అనంతరం హిట్ మ్యాన్ ఈ నిర్ణయాన్ని వెల్లడించనున్నాడు. 2022 ప్రపంచకప్ అనంతరం రోహిత్ మూడు టీ20లే ఆడాడు. అందులో రెండు సార్లు డకౌటయ్యాడు. ఓ సెంచరీ సాధించాడు. అయితే టీ20 వరల్డ్ కప్‌కు ప్రకటించిన భారత జట్టులో హార్దిక్ పాండ్య ఎంపికపై కెప్టెన్ రోహిత్, టీమిండియా సెలక్టర్ల జోక్యం లేదు. హార్దిక్ జట్టులో తప్పక ఉండాలని బీసీసీఐ నుంచి సెలక్టర్లపై ప్రత్యేక ఒత్తిడి వచ్చింది. భవిష్యత్తులో భారత జట్టు సారథి బాధ్యతలను ఆల్‌రౌండర్‌కు ఇవ్వాలని బీసీసీఐ భావిస్తోంది. ఈ నేపథ్యంలో ఫామ్‌లో లేకపోయినప్పటికీ హార్దిక్‌కు అవకాశం ఇచ్చారు. అంతేగాక వైస్ కెప్టెన్‌గా హార్దిక్‌ను ఎంపిక చేశారు. వైస్ కెప్టెన్ పదవీ కోసం హార్దిక్‌కు బుమ్రా నుంచి గట్టిపోటీ ఎదురైంది. కానీ భవిష్యత్ కెప్టెన్‌గా ఎంపికయ్యే హార్దిక్ ఉపసారథిగా ఉండాలని భావించి జట్టును ప్రకటించారు. మరోవైపు టీ20 ఫార్మాట్‌లో రోహిత్ ఫామ్ పేలవంగా ఉంది. ఐపీఎల్‌లో హిట్ మ్యాన్ సత్తాచాటలేకపోతున్నాడు. తన స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేకపోతున్నాడు. రోహిత్ గత ఆరు మ్యాచ్‌ల్లో 6, 8, 4, 11, 4, 19 పరుగులు చేశాడు. కేకేఆర్‌పై రోహిత్ చేసిన 19 పరుగులు కూడా విమర్శలకు దారితీసింది. 24 బంతులు ఎదుర్కొన్న హిట్ మ్యాన్ స్లో ఇన్నింగ్స్ ఆడాడు. అయితే ముంబై ఇండియన్స్ జట్టులోని అంతర్గత విభేదాల కారణంగా రోహిత్ ఆటపై ప్రభావం చూపిందేమో అని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అయిదు టైటిళ్లు అందించిన రోహిత్‌ను కాదని హార్దిక్‌కు కెప్టెన్సీ పగ్గాలను ముంబై ఫ్రాంచైజీ ఇచ్చిన విషయం తెలిసిందే.

# అఫ్గాన్ అభిమానితో షాహిన్ అఫ్రిది గొడవ






పాకిస్థాన్ స్థార్ పేసర్ షాహిన్ అఫ్రిదితో ఓ అఫ్గానిస్థాన్ అభిమాని గొడవపడ్డాడు. ఈ ఇద్దరూ అసభ్య పదజాలంతో తిట్టుకున్నారు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియా వేదికగా వైరల్ అయ్యింది. ప్రస్తుతం ఐర్లాండ్ పర్యటనలో ఉన్న పాకిస్థాన్ ఆదివార జరిగిన రెండో టీ20లో 7 వికెట్ల తేడాతోగెలుపొందింది. ఈ విజయంతో మూడు టీ20ల సిరీస్ 1-1తో సమమైంది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఐర్లాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 193 పరుగులు చేసింది. లోర్కన్ టెక్టర్(34 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్స్‌లతో 51) హాఫ్ సెంచరీతో రాణించగా.. గరెత్ డెలనీ(10 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 28 నాటౌట్) మెరుపులు మెరిపించాడు. పాకిస్థాన్ బౌలర్లలో షాహిన్ షా అఫ్రిది(3/49) మూడు వికెట్లు తీయగా.. అబ్బాస్ అఫ్రిదీ(2/33) రెండు వికెట్లు పడగొట్టాడు. మహమ్మద్ అమీర్, నసీమ్ షా తలో వికెట్ తీసారు. అనంతరం లక్ష్యచేధనకు దిగిన పాకిస్థాన్ 16.5 ఓవర్లలో 3 వికెట్లకు 195 పరుగులు చేసి గెలుపొందింది. కెప్టెన్ బాబర్ ఆజామ్ డకౌటవ్వగా.. ఆజామ్ ఖాన్(10 బంతుల్లో ఫోర్, 4 సిక్స్‌లతో 30 నాటౌట్) ధాటిగా ఆడాడు. ఈ విజయానంతరం షాహిన్ అఫ్రిది మ్యాచ్‌కు హాజరైన అభిమానులకు ఆటోగ్రాఫ్‌లు ఇవ్వడంతో పాటు సెల్ఫీలు ఇచ్చాడు. ఈ సమయంలో అఫ్గాన్‌కు చెందిన ఓ అభిమాని షాహిన్ అఫ్రిదిని తిట్టాడు. దాంతో సీరియస్ అయిన అతను సెక్యూరిటీ సిబ్బందికి చెప్పి సదరు అభిమానిని బయటకు తీసుకెళ్లేలా చేశాడు. ఇద్దరి మధ్య ఏం జరిగిందనేదానిపై స్పష్టత లేకున్నా.. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. సిరీస్ ఫలితాన్ని నిర్ణయించే మూడో టీ20 మంగళవారం జరగనుంది. టీ20 ప్రపంచకప్ 2024కు సన్నాహకంగా పాకిస్థాన్ ఈ సిరీస్ ఆడుతుంది. ఈ సిరీస్‌లోని తమ ఆటగాళ్ల ప్రదర్శన, ఫిట్‌నెస్ లెవెల్స్‌ను పరిగణలోకి తీసుకొని టీ20 ప్రపంచకప్ బరిలోకి దిగే పాకిస్థాన్ జట్టును ఎంపిక చేయనుంది.

# అంబరాన్నంటిన ఆర్సీబీ సంబరాలు



ఫాఫ్ డుప్లెసిస్ సారథ్యంలోని రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఢిల్లీ క్యాపిటల్స్ ను చిత్తు చేసింది. బెంగళూరు సొంత గడ్డ చిన్న స్వామి స్టేడియం వేదికగా ఆదివారం (మే12) జరిగిన ఈ హై-వోల్టేజ్ పోరులో విజయంతో ఆర్సీబీ తమ ప్లేఆఫ్ కలను సజీవంగా ఉంచుకుంది. లీగ్‌లో %=జదీ% కి ఇది వరుసగా 5వ విజయం. ఇప్పటివరకు మొత్తం 6 విజయాలతో 12 పాయింట్లు ఆర్సీబీ ఖాతాలో ఉన్నాయి. నిజానికి లీగ్‌లో ఆర్‌సీబీకి శుభారంభం లభించలేదు. వరుస పరాజయాలతో సతమతమవుతున్న ఫాఫ్ జట్టు వరుసగా ఆరు మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. దీంతో ఆ జట్టు ప్లేఆఫ్ అవకాశాలు ఆదిలోనే సన్నగిల్లాయి. అయితే ఆ తర్వాత గోడకు కొట్టిన బంతిలా తన ఆటతీరును ఆర్‌సీబీ తన ఆట తీరును మార్చుకుంది. తిరిగి విన్నింగ్ ట్రాక్‌లోకి రాగలిగింది. ఢిల్లీపై ఆర్‌సీబీకి విజయం అత్యవసరం. ఢిల్లీతో జరిగిన మ్యాచ్‌లో ఆర్‌సీబీ ఓడిపోయి ఉంటే ప్లేఆఫ్‌కు దాదాపు తలుపులు మూసుకుపోయేవి. ఈ విషయం ఆర్సీబీ ఆటగాళ్లకు బాగా తెలుసు. అందుకే విజయం తర్వాత జట్టు ఆటగాళ్లు డ్రెస్సింగ్ రూమ్‌లో సంబరాలు చేసుకున్నారు. ఆర్‌సీబీ కోచింగ్ సిబ్బంది జట్టులోని ప్రతి ఒక్కరినీ ప్రశంసించారు. దీనికి సంబంధించిన వీడియోను ఫ్రాంచైజీ తన సోషల్ మీడియా హ్యాండిల్‌లో పోస్ట్ చేసింది. అందులో, కామెరూన్ గ్రీన్, రజత్ పాటిదార్‌తో సహా ఆటగాళ్లందరూ సెలబ్రేషన్స్ లో మునిగితేలడం చూడవచ్చు. నిన్న జరిగిన మ్యాచ్‌లో ఆర్సీబీ 47 పరుగుల తేడాతో ఢిల్లీ క్యాపిటల్స్‌ను ఓడించి పాయింట్ల పట్టికలో 5వ స్థానానికి ఎగబాకి ప్లేఆఫ్‌కు చేరువలో ఉంది. అయితే ఇందుకు ఇతర జట్ల ఫలితాలు ఆర్సీబీకి అనుకూలంగా రావాల్సి ఉంది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 187 పరుగులు చేసింది. జట్టు తరఫున రజత్ పాటిదార్ 32 బంతుల్లో 52 పరుగులు, విల్ జాక్స్ 29 బంతుల్లో 41 పరుగులు చేశారు. విరాట్ కోహ్లీ 27 పరుగులు చేశాడు. అనంతరం ఢిల్లీ జట్టు 19.1 ఓవర్లలో అన్ని వికెట్లు కోల్పోయి 140 పరుగులు మాత్రమే చేయగలిగింది. రిషబ్ పంత్ స్థానంలో కెప్టెన్‌గా బరిలోకి దిగిన అక్షర్ పటేల్ 39 బంతుల్లో 57 పరుగులు చేసి విజయం కోసం చివరి వరకు పోరాడాడు. ఢిల్లీపై విజయంతో ఆర్సీబీ 13 మ్యాచ్‌ల్లో ఆరు విజయాలు, ఏడు ఓటములతో 12 పాయింట్లు సాధించింది. ఇప్పుడు %=జదీ% మే 18న చిన్నస్వామిలో చెన్నై సూపర్ కింగ్స్‌తో తన చివరి మ్యాచ్ ఆడాల్సి ఉంది. ఈ మ్యాచ్‌పైనే ఇరు జట్ల భవిష్యత్తు ఆధారపడి ఉంది. చెన్నై గెలిస్తే ఆర్సీబీ ప్లేఆఫ్ రేసు నుంచి నిష్క్రమిస్తుంది. అదే సమయంలో బెంగళూరు గెలిస్తే మంచి తేడాతో గెలవాలి, తద్వారా చెన్నై కంటే నెట్ రన్ రేట్ మెరుగ్గా ఉంటుంది. దీని తర్వాత కూడా ఇతర జట్ల ఫలితాలను బట్టే బెంగళూరు ఆర్సీబీ అవకాశాలుంటాయి.

# టీ20 టీమిండియా కొత్త జెర్సీ ఆవిష్కరణ

## ఆవిష్కరించిన రోహిత్, జైషా

ఐపీఎల్ 2024 టోర్నీ తుది దశకు చేరుకుంది. ఇప్పుడు అందరి దృష్టి




టీ20 ప్రపంచకప్ టోర్నీ పైనే ఉంది. 11 ఏళ్లుగా భారత జట్టు ఒక్క ఐసీసీ కప్ కూడా గెలవలేదు. 2013లో మహేంద్ర సింగ్ ధోని నేతృత్వంలో చివరిసారిగా ఐసీసీ కప్ గెలిచింది. ఆ తర్వాత ఇప్పటి వరకు భారత జట్టు ఐసీసీ ట్రోఫీ అందుకోలేదు. ఇక 2023 వన్డే వరల్డ్ కఫ్ ఫైనల్ లో ఓటమిని ఇప్పటికీ చాలామంది జీర్ణించుకోలేకపోతున్నారు. ప్పుడు మరోసారి టీ20 ప్రపంచకప్‌కు టీమిండియా సిద్ధమైంది. ఈ టోర్నీకి సంబంధించి టీమిండియా కొత్త జెర్సీని ఆవిష్కరించారు. ఈ విషయాన్ని బీసీసీఐ తన సోషల్ మీడియా ఖాతా ద్వారా తెలియజేసింది. ఇందులో రోహిత్ శర్మ కొత్త జెర్సీతో ఫోటో షూట్ చేస్తున్నాడు. ఆయన వెంట బీసీసీఐ కార్యదర్శి జై షా కూడా ఉన్నారు. అయితే ఈ జెర్సీని టీ20 ప్రపంచకప్‌కు టీమ్‌ఇండియా ఉపయోగించలేదు. ఇందులో రెండు మార్పులు చేయాల్సి ఉంది. అయితే ఈ మార్పుకు కారణం ఏమిటో తెలుసుకుందాం. ప్రస్తుతం విడుదల చేసిన జెర్సీలో రెండు మార్పులు ఉన్నాయి. టీమ్ ఇండియా జెర్సీని డ్రీమ్ %శ×% స్పాన్సర్ చేసింది. ఈ పేరు జెర్సీ మధ్యలో ముద్రించారు. దీనికి కిట్ స్పాన్సర్ అడిడాస్ లోగో కూడా ఉంది. ఐసీసీ టోర్నీలో జెర్సీ ముందు భాగంలో దేశం పేరు రాయాల్సి ఉంటుంది. దీనికి ఐసీసీ లోగో కూడా ఉంది. దీని కోసం, టీమ్ ఇండియా కొత్త జెర్సీపై స్పాన్సర్ డ్రీమ్ %శ×%, అడిడాస్ లోగోను వేరే చోట ముద్రించాల్సి ఉంటుంది. ప్రస్తుతం ఉన్న జెర్సీని టీ20 సిరీస్‌లో భారత జట్టు ధరించనుంది. టీ20 ప్రపంచకప్‌లో భారత జట్టు తొలి మ్యాచ్ జూన్ 5న జరగనుంది. ఐర్లాండ్ జట్టుతో భారత్ పోరాడనుంది. ఆ తర్వాత జూన్ 9న పాకిస్థాన్‌తో హైవోల్టేజ్ మ్యాచ్ ఆడనుంది. జూన్ 12న అమెరికా, జూన్ 15న కెనడా తలపడనున్నాయి. ఈ మ్యాచ్‌లన్నీ అమెరికాలోనే జరగనున్నాయి. మరోవైపు వెస్టిండీస్‌లో సూపర్ 8 రౌండ్ మ్యాచ్‌లు జరగనున్నాయి. జూన్ 29న టీ20 ప్రపంచకప్ ఫైనల్ మ్యాచ్ జరగనుంది. టీ20 ప్రపంచకప్ తర్వాత టీమ్ ఇండియా జింబాబ్వేతో ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్‌లో టీమిండియా ప్రస్తుత జెర్సీని ధరించనుంది.

# పొదుపు పడకేసింది

**దేశంలో ఏటేటా పడిపోతున్న హౌస్‌హోల్డ్ సేవింగ్స్**

**2022-23లో రూ.14.16 లక్షల కోట్లకే పరిమితం**

**2020-21తో పోల్చితే రూ.9.13 లక్షల కోట్లు తగ్గుముఖం**

**భారీగా పెరిగిన ఖర్చులు, రుణ భారం.. కేంద్ర ప్రభుత్వ గణాంకాల్లో వెల్లడి**



దేశంలో గృహస్తుల పొదుపు మందగించింది. 2020-21 ఆర్థిక సంవత్సరం తర్వాతి నుంచి ఏటా క్షీణిస్తూనే ఉండటం గమనార్హం. ఈ క్రమంలోనే 2022-23లో రూ.14.16 లక్షల కోట్లకే నికర సేవింగ్స్ పరిమితమైయ్యాయి. 2020-21లో గరిష్ఠంగా రూ.23.29 లక్షల కోట్లుగా ఉన్నది. దీంతో నాటితో పోల్చితే రూ.9.13 లక్షల కోట్లు క్షీణించినైట్టెంది. 2021-22లోనూ రూ.17.12 లక్షల కోట్లకు దిగజారగా.. అప్పటితో చూసినా ఐదేండ్ల కనిష్ఠానికి పతనమైనట్టు తేలింది. ఈ మేరకు కేంద్ర గణాంకాలు, కార్యాచరణ అమలు మంత్రిత్వ శాఖ తాజాగా విడుదల చేసిన జాతీయ పద్దు గణాంకాలు-2024 వివరాలు చెప్తున్నాయి. ఇక 2017-18లో దేశీయ నెట్ హౌస్‌హోల్డ్ సేవింగ్స్ తక్కువగా రూ.13.05 లక్షల కోట్లుగా ఉన్నాయి. అయితే 2018-19 లో రూ.14.92 లక్షల కోట్లకు, 2019-20లో రూ.15.49 లక్షల కోట్లకు పెరిగాయి.

**రుణ భారం రెట్టింపు**

2020-21తో పోల్చితే 2022-23లో గృహస్తుల రుణ భారం కూడా రెట్టింపైంది. నాడు రూ.6.05 లక్షల కోట్లుగానే ఉన్నది. అయితే 2021-22లో రూ.7.69 లక్షల కోట్లకు, 2022-23లో రూ.11.88 లక్షల కోట్లకు గృహస్తుల రుణ భారం పెరిగింది. కాగా, ఆర్థిక సంస్థలు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థల (ఎన్‌బీఎఫ్‌సీ) ద్వారా తీసుకున్న రుణాలు కూడా పెరిగాయి. 2022-23లో ఏకంగా రూ.3.33 లక్షల కోట్లను తాకాయి. 2020-21లో రూ.93,723 కోట్లుగానే ఉన్నాయి. 2021-22లో మాత్రం రూ.1.92 లక్షల కోట్లుగా ఉన్నట్టు తాజా గణాంకాల ద్వారా స్పష్టమైంది.

**పెట్టుబడుల్లో..**

మ్యూచువల్ ఫండ్స్‌ల్లో గృహస్తుల పెట్టుబడులు 2022-23లో రూ.1.79 లక్షల కోట్లకు చేరాయి. 2020-21లో రూ.64,084 కోట్లే. 2021-22లో రూ.1.6 లక్షల కోట్లుగా ఉన్నాయి. అలాగే షేర్లలో, డిబెంచర్లలోనూ పెరిగాయి. 2022-23లో రూ.2.06 లక్షల కోట్లుగా ఉన్నట్టు తేలింది. 2020-21లో రూ.1.07 లక్షల కోట్లే. 2021-22లో మాత్రం రూ.2.14 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. మొత్తంగా 2020-21 నుంచి దేశంలోని గృహస్తుల పొదుపు తగ్గి, రుణ భారం పెరిగినట్టు స్పష్టమవుతున్నది. ముఖ్యంగా కరోనా ప్రభావం మాత్రం దేశ ప్రజల ఆర్థిక స్థితిగతులపై పెద్దగానే పడినట్టు కనిపిస్తున్నది. మహమ్మారి దెబ్బకు తలకిందులైన దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టేందుకు లక్షల కోట్ల రూపాయల ప్యాకేజీ అంటూ ఊదరగొట్టిన కేంద్ర ప్రభుత్వం చిత్తశుద్ధికి ఈ తాజా లెక్కలు మాత్రం నిలువుటద్దంలా నిలుస్తున్నాయి.

# పడేసిన బ్లూచిప్ సంస్థలు

## 383 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్



దేశీయ స్టాక్ మార్కెట్లు నష్టాల్లోకి జారుకున్నాయి. బ్లూచిప్ సంస్థల షేర్లు నష్టాల్లో ట్రేడవడంతో ఒక దశలో 600 పాయింట్లకు పైగా నష్టపోయిన సూచీ చివరకు ఈ నష్టాలను భారీగా తగ్గించుకోగలిగింది. బ్లూచిప్ సంస్థలైన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్ల పతనం మార్కెట్లను నష్టాల్లోకి నెట్టేసింది. చివరకు మార్కెట్ ముగిసే సమయానికి 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ 383.69 పాయింట్లు కోల్పోయి 73,511.85 వద్ద స్థిరపడింది.అటు ఎన్‌ఎస్‌ఈ సూచీ నిఫ్టీ సైతం 140.20 పాయింట్లు కోల్పోయి 22,302.50 వద్దకు జారుకున్నది. మార్కెట్లో పవర్‌గ్రిడ్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, టాటా మోటర్స్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, ఎన్‌టీపీసీ, హెచ్‌సీఎల్ టెక్నాలజీ, టాటా స్టీల్, ఐసీఐసీఐ బ్యాంక్, మహీంద్రా అండ్ మహీంద్రా, యాక్సిస్ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, రిలయన్స్‌లు నష్టపోగా..హెచ్‌యూఎల్, టెక్ మహీంద్రా, నెస్లె, ఐటీసీ, విప్రో, టీసీఎస్, కొటక్ మహీంద్రా బ్యాంక్‌లు లాభాల్లో ముగిశాయి. రంగాలవారీగా చూస్తే రియల్టీ, యుటిలిటీ, కమోడిటీస్, కన్స్యూమర్ డ్యూరబుల్, టెలికం రంగ షేర్లు నాలుగు శాతం వరకు నష్టపోగా..ఐటీ, టెక్నాలజీ షేర్లు లాభపడ్డాయి.

**18న స్టాక్ మార్కెట్లలో ప్రత్యేక ట్రేడింగ్**

ఈ నెల 18న బీఎస్‌ఈతోపాటు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్(ఎన్‌ఎస్‌ఈ)లో ప్రత్యేక ట్రేడింగ్ సెషన్‌ను నిర్వహించబోతున్నారు. ప్రాథమిక సైట్‌లో ఏదైన అంతరాయాన్ని ఎదుర్కొనేందుకు ఈ ప్రత్యేక సెషన్‌ను నిర్వహిస్తున్నట్లు వెల్లడించింది. ప్రైమరీ సైట్ ఉదయం 9.15 గంటల నుంచి 10 గంటల వరకు, డీఆర్ సైట్ 11.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు ట్రేడింగ్‌ను నిర్వహించనున్నారు.

**ట్రేడింగ్ సమయం పొడిగించం: సెబీ**

ఈక్విటీ డెరివేటివ్ ట్రేడింగ్ సమయాన్ని పొడిగించాలని నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్(ఎన్‌ఎస్‌ఈ) ప్రతిపాదనను స్టాక్ మార్కెట్ నియంత్రణ మండలి సెబీ తిరస్కరించింది. స్టాక్ బ్రోకర్ల నుంచి సేకరించిన సమాచారం ఆధారంగా సెబీ ఈ నిర్ణయం తీసుకున్నది. ప్రస్తుతం ఈక్విటీల సమయాన్ని పొడిగించే ప్రతిపాదనేది లేదు..సెబీకి అవసరమైన సమాచారాన్ని స్టాక్ బ్రోకర్లు ఇవ్వలేరని, దీంతో సమయం పొడిగించే ప్రతిపాదనను వెనక్కి తీసుకుంటున్నట్టు ఎన్‌ఎస్‌ఈ ఎండీ, సీఈవో అశిశ్ కుమార్ చౌహాన్ తెలిపారు. స్టాక్ మార్కెట్లు ఉదయం 9.15 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం 3.30 గంటల వరకు కొనసాగనున్నాయి. బ్రేక్ తర్వాత సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు ట్రేడింగ్, కమోడిటీ డెరివేటివ్ సమయాన్ని రాత్రి 11.55 గంటల వరకు పెంచాలనే ప్రతిపాదన తీసుకొచ్చింది.

# పిరయాడిక్ డ్రామాలకు పెరుగుతున్న ఆదరణ

### ఆ తరహా కథలతోముందుకు వస్తున్న హీరోలు




కొత్తదనం పంచే క్రమంలో మన కథానాయకులు పిరయాడిక్ సినిమాలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. గత కాలానికి తీసుకెళ్లి వినోదాలను అందించే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పుడీ తరహా పీరియాడిక్ కథల జోరు తెలుగులో మరింత ఊపందుకుంది. పలువురు అగ్రతారలతో పాటు కుర్రహీరోలు ఈ కథలతోనే సినీ ప్రియుల్ని మురిపించేందుకు సమాయత్తమవుతున్నారు. ఈతరం ప్రేక్షకులు ఇలాంటి సినిమాలపై ఎక్కువ ఆసక్తి కనబరుస్తుండటంతో.. వారి అభిరుచుల్ని దృష్టిలో పెట్టుకునే ఆ తరహా కథలతో ప్రయాణించేందుకు ఆసక్తి చూపిస్తున్నారు.'బాహుబలి', 'ఆదిపురుష్' చిత్రాల కోసం చరిత్ర పుటలు తిరగేశారు కథానాయకుడు ప్రభాస్. ఇప్పుడాయన 'కల్కి 2898ఎ.డి' కోసం తీసుకెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. దీని తర్వాత ఆయన చేయనున్న సినిమాల్లో హను రాఘవపూడి చిత్రం ఒకటుంది. ఇప్పుడీ చిత్రం కోసం మరోసారి గతంలోకి ప్రయాణించనున్నారు ప్రభాస్. ఇది చారిత్రక అంశాలతో నిండిన ఫిక్షనల్ పీరియాడిక్ లవ్-యాక్షన్ డ్రామాగా ఉండనున్నట్లు హను ఇప్పటికే స్పష్టత ఇచ్చారు. 'ఆర్ఆర్ఆర్' సినిమాతో అంతర్జాతీయ స్థాయిలో ఆదరణ దక్కించుకున్నారు కథానాయకుడు రామ్‌చరణ్. ఆయన త్వరలో బుచ్చిబాబు సాన దర్శకత్వంలో ఓ చిత్రం చేయనున్న సంగతి తెలిసిందే. ఇదీ పీరియాడిక్ టచ్‌తో ఉన్న స్పోర్ట్స్ డ్రామాగానే ఉండనున్నట్లు సమాచారం. పూర్తిగా ఉత్తరాంధ్ర నేపథ్యంలో సాగే ఈ సినిమా రా, రస్టిక్‌గా ఉండనున్నట్లు చిత్రబృందం ఇప్పటికే ప్రకటించింది. ఇటీవల కాలంలో నాని నుంచి వచ్చిన విజయవంతమైన చిత్రాల్లో 'దసరా' ఒకటి. శ్రీకాంత్ ఓదెల తెరకెక్కించిన ఈ పీరియాడిక్ యాక్షన్ డ్రామా బాక్సాఫీస్ ముందు భారీ వసూళ్లు కొల్లగొట్టింది. ఇప్పుడిదే కలయికలో మరో సినిమా రానుంది. ఇది నానికి 33వ చిత్రం. ఇదీ ఓ విభిన్నమైన పీరియాడిక్ యాక్షన్ కథాంశంతోనే ముస్తాబు కానుంది. దీంట్లో నాని ప్రజా నాయకుడి పాత్రలో కనిపించనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. విజయ్ దేవరకొండ ప్రస్తుతం గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో ఓ స్పై థ్రిల్లర్ సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. దీని తర్వాత ఆయన చేయనున్న సినిమాల్లో దర్శకుడు రాహుల్ సంకృత్యాన్ ప్రాజెక్ట్ ఒకటుంది. 1854 నుంచి 1978 మధ్య కాలంలో జరిగిన యథార్థ చారిత్రక సంఘటనల ఆధారంగా రూపొందుతున్న పాన్ ఇండియా చిత్రమిది. రాయలసీమ నేపథ్యంలో సాగే ఈ సినిమాలో విజయ్ ఓ వీరుడిగా కనిపించనున్నారు. 'విరూపాక్ష', 'బ్రో' సినిమాలతో వరుస విజయాలందుకుని జోరు మీదున్నారు సాయిదుర్గా తేజ్. ఇప్పుడాయన రాకేశ్ అనే కొత్త దర్శకుడితో ఓ చిత్రం చేసేందుకు సమాయత్త మవుతున్నారు. ఇది 1940ల నేపథ్యంలో సాగే ఓ విభిన్నమైన కథాంశంతో రూపొందనున్నట్లు తెలిసింది. ఇక మరో మెగా హీరో వరుణ్‌తేజ్ ప్రస్తుతం చేస్తున్న 'మట్కా' కూడా పీరియాడిక్ యాక్షన్ డ్రామా చిత్రమే. గతేడాది 'ఏజెంట్'తో చేదు ఫలితాన్ని అందుకున్నారు యువ హీరో అఖిల్ అక్కినేని. ఇప్పుడాయన తదుపరి సినిమాని కొత్త దర్శకుడు అనిల్‌తో పట్టాలెక్కించేందుకు సమాయత్తమవుతున్నారు. ఇదీ ఓ ఆసక్తికరమైన పీరియాడిక్ యాక్షన్ డ్రామాగానే ముస్తాబు



కానున్నట్లు తెలిసింది. ఈనెలలోనే విష్వక్ సేన్ 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి'తో, సుధీర్‌బాబు 'హరోం హర'తో, రాకేశ్ వర్రె 'జితేందర్ రెడ్డి'తో రాబోతున్నారు. ప్రస్తుతం ముగింపు దశ చిత్రీకరణలో ఉన్న పీరియాడిక్ సినిమాల్లో బాలకృష్ణ చిత్రం ఒకటుంది. బాబీ దర్శకత్వం వహిస్తున్న ఆ సినిమా 80ల నేపథ్యంతో ముడిపడి ఉన్న యాక్షన్ కథాంశంతోనే తెరకెక్కుతోంది. ఇక నిఖిల్ నటిస్తున్న 'స్వయంభూ' చారిత్రక కథాంశంతో ముడిపడి ఉన్న సినిమా కాగా.. 'ది ఇండియా హౌస్' స్వాతంత్ర్యానికి పూర్వం సాగే కథతో తెరకెక్కనుంది. శర్వానంద్ హీరోగా అభిలాష్ రెడ్డి రూపొందిస్తున్న స్పోర్ట్స్ డ్రామా కూడా పీరియాడిక్ టచ్ ఉన్న చిత్రమే కావడం విశేషం. ఇలా గతంలోకి తొంగిచూసేలా చిత్రాలు తెరకెక్కుతున్నాయి.

## డాక్టర్‌ను..యాక్టర్‌ను కావాలనుకున్నవే: శ్రీలీల



సినీ తారల్లో ఇదివరకు చాలామంది డాక్టర్ కాబోయి యాక్టర్ అయ్యానని చెప్పేవాళ్లు. నవతరం కథానాయిక శ్రీలీల మాత్రం డాక్టర్, యాక్టర్ ఈ రెండు వృత్తుల్నీ నాకు నేనుగానే ఎంచుకున్నా అంటోంది. మా ఇంటి వాతావరణం ప్రభావమో ఏమో... పాఠశాల రోజుల్లోనే పెద్దయ్యాక వైద్యురాల్ని కావాలని నాకు నేనుగా నిర్ణయం తీసేసుకున్నా. ఆ దిశగానే నా చదువులు సాగాయి. ఇక నటన అంటారా? నాకు చిన్నప్పట్నుంచీ నాట్యంలో ఉన్న ప్రవేశం నన్ను వేదికలెక్కించింది. ఆ ప్రతిభే నటనవైపూ తీసుకొచ్చింది. ఈ రెండు వృత్తుల ప్రయాణం వేర్వేరుగా అనిపించినా... రెండు కూడా ప్రజలతో ముడిపడినవే కదా. అందుకే రెండింటిపైనా నాకు ఒకే రకమైన ప్రేమ ఉంటుందని చెప్పుకొచ్చింది శ్రీలీల. రొమాంటిక్ ప్రేమకథలన్నా, పీరియాడిక్ కథలన్నా అమితమైన ప్రేమ అని, వాటిల్లో నటించే అవకాశం వస్తే అస్సలు వదులుకోనని చెప్పింది శ్రీలీల.

## డిస్నీలో రానున్న యక్షిణి వెబ్ సీరిస్




ఇప్పటికే డిఫరెంట్ ఇంట్రెస్టింగ్ వెబ్ సిరీస్ లతో ఓటీటీ అభిమానులకు ఫేవరేట్ గా మారింది డిస్నీ ప్లస్ హాట్ స్టార్. ఈ డిజిటల్ ప్లాట్ ఫామ్ త్వరలో యక్షిణిఅనే మరో ఇంట్రెస్టింగ్ వెబ్ సిరీస్ ను ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతోంది. ఈ వెబ్ సిరీస్ ను బాహుబలి ప్రొడక్షన్ హౌస్ 'ఆర్కా మీడియా వర్క్స్' పై శోభు యార్లగడ్డ, ప్రసాద్ దేవినేని నిర్మిస్తున్నారు. ఈ సిరీస్‌తోవేదిక, మంచు లక్ష్మి , రాహుల్ విజయ్, అజయ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. అర్జున ఫాల్గుణ, జోహార్, కోట బొమ్మాళి పీఎస్ వంటి సినిమాలతో దర్శకుడిగా గుర్తింపు తెచ్చుకున్న తేజ మార్ని యక్షిణి సిరీస్ ను రూపొందిస్తున్నారు. రీసెంట్ గా 'యక్షిణి' కమింగ్ సూన్ అంటూ ఈ వెబ్ సిరీస్ ఫస్ట్ లుక్ పోస్టర్ ను రిలీజ్ చేశారు. ఇప్పటి దాకా వచ్చిన సోషియో ఫాంటసీ సినిమాలు, వెబ్ సిరీస్ లకు భిన్నమైన కాన్సెప్ట్ తో 'యక్షిణి'ని రూపొందించారు. ఈ సిరీస్ కు సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో వెల్లడించనున్నారు. తెలుగు తో పాటు తమిళ, కన్నడ, మలయాళ, హిందీలో 'యక్షిణి వెబ్ సిరీస్ స్ట్రీమింగ్ కు రాబోతోంది.

# ఓటిటిలోకి వస్తోన్న 'విద్య వాసుల అహం'



ఇప్పుడు మరో సినిమా ఇదే ఓటిటి ఆహా లో విడుదలకి సిద్ధం అయింది. ఈ సినిమా పేరు 'విద్య వాసుల అహం' ఇందులో కొంచెం మసాలా కూడా వున్నట్టుగా ఈ సినిమా టీజర్ చూస్తే అర్థం అవుతోంది. అహంతో కూడిన ప్రేమకథ లోని భావోద్వేగాలను, ఇగోలను చూపించడానికి రెడీ అవుతున్నారు విద్య, వాసు. ఈ సినిమా మే 17న ప్రపంచవ్యాప్తంగా ఆహా ఓటీటీ ప్లాట్‌ఫామ్ వేదికగా ప్రీమియర్ కానుంది. ఈ సినిమా కథని కథని టూకీగా చెప్పాలంటే రాహుల్ విజయ్, శివానిలు అసలు పెళ్ళంటే ఇష్టం లేని వాసు, విద్యలుగా ఇందులో కనిపిస్తారు, కానీ ఈ ఇద్దరూ పెళ్లి చేసుకోవలిసి వస్తుంది. పెళ్లయిన తరువాత ఇద్దరూ ఒకరి అభిప్రాయాలకి, ఇంకొకరు గౌరవించాలి, మాట్లాడుకోవాలి, కానీ కాని ఇద్దరూ నేనే నెగ్గాలి అని అనుకుంటే, అదే ఇగోకి పోతే, ఆ పెళ్లి జీవితంలో ప్రేమ బాధ్యతల మధ్యలో ఇగో వస్తే ఎలా ఉంటుంది అనే నేపథ్యలో కథ జరుగుతుంది. అలాంటి సమయంలో వీరిద్దరూ ఇగోతో కలిసే ఉంటారా లేదా పెళ్ళైన కొత్తలో ఉండే మూమెంట్స్ ని ఎంజాయ్ చేస్తారా అనేది తెలియాలంటే ఆహాలో మే 17 వరల్డ్ డిజిటల్ ప్రీమియర్ అయ్యే వరకు వేచి చూడాల్సిందే...ఈ సినిమాకి మహేష్ దత్త మొతూరు, లక్ష్మి నవ్య మక్కపాటి నిర్మాతలు. మణికాంత్ గెల్లి దర్శకుడు. 'విద్య వాసుల అహం' (ఏ లాంగ్ లాంగ్ ఈగో స్టోరి) అనే టాగ్ లైన్ లో వస్తున్నా ఈ సినిమా ఆహాలో ఈ నెల 17న విడుదలవుతోంది అని చిత్ర యూనిట్ వెల్లడించింది.

## రణ్‌వీర్‌సింగ్‌తో ప్రశాంత్‌వర్మ బ్రహ్మారాక్షస



'హనుమాన్' చిత్రంతో పాన్ ఇండియా స్థాయిలో పేరు సంపాదించుకున్నాడు దర్శకుడు ప్రశాంత్‌వర్మ. ప్రస్తుతం ఆయనతో సినిమాలు చేయడానికి బాలీవుడ్ అగ్ర నిర్మాణ సంస్థలు కూడా ఆసక్తిగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో రణ్‌వీర్‌సింగ్‌తో ప్రశాంత్‌వర్మ ఓ సినిమా చేయబోతున్నాడని గత కొంతకాలంగా ప్రచారం జరుగుతున్నది. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమా ఈ ఏడాదే సెట్స్‌మీదకు వెళ్లనుందని తెలుస్తోంది. ఈ చిత్రానికి 'బ్రహ్మారాక్షస' అనే టైటిల్‌ను ఖరారు చేశారని సమాచారం. పాన్ ఇండియా స్థాయిలో ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నారని, అన్ని భాషల్లో అదే టైటిల్ ఉంటుందని అంటున్నారు. 'హనుమాన్' సినిమా తరహాలోనే సూపర్‌హీరో కథాంశంతో 'బ్రహ్మారాక్షస' తెరకెక్కనుందని, భారీ సాంకేతిక హంగులతో తీయబోతున్నారని బాలీవుడ్ సర్కిల్స్‌లో వినిపిస్తున్నది. ప్రస్తుతం ప్రశాంత్‌వర్మ 'జై హనుమాన్'పై దృష్టిపెట్టారు. ఈ సినిమా పూర్తయిన తర్వాతే 'బ్రహ్మారాక్షస' పట్టాలెక్కనుంది.

# అగ్రనటుల పారితోషకంపై చర్చ

### అభిమాన సంఘాల మధ్య పెరిగిన పోటీ



అగ్ర నటుల అభిమానులు వారి నటులపై వున్న అభిమానంతో వాగ్యుద్ధం చేసుకోవటం కొత్తేమీ కాదు కానీ, ఈ సామాజిక మాధ్యమం వచ్చాక మరీ ఎక్కువయిపోయాయి. ఈ అభిమానుల వార్స్ అనేవి ఒక్కోసారి ఒక్కో రకంగా రూపాంతరం చెందుతూ ఉంటాయి. అప్పట్లో అగ్ర నటుల అభిమానుల మధ్య ఎప్పటికప్పుడు మాటల యుద్ధం నడుస్తూ వచ్చేది. ఇప్పుడైతే అది ముదిరి మొదటిరోజు ఓపెనింగ్స్ వరకు వచ్చేసింది. అది కూడా దాటిపోయి ఇప్పుడు ఇంకో కొత్త కోణంలో ఈ అభిమానుల మధ్య వార్ మొదలయ్యింది. అదేంటి అంటే, అభిమానుల మధ్య వినిపిస్తున్న ప్రధాన పోటీ తమ అభిమాన నటుల పారితోషికం గురించి. ఇప్పుడు ప్రతి అగ్ర నటుడు తమ సినిమా ఒక్క భాషలో కాకుండా మొత్తం ఇండియా అంతా విడుదల చెయ్యాలని దానికి తగ్గట్టుగా పారితోషికాలు కూడా తీసుకుంటున్నారు. అలా చాలామంది నటుల మార్కెట్ కూడా బాగా విస్తరించింది కూడా. దానికి తగ్గట్టుగా ఆయా నటుల పారితోషికాలు కూడా బాగా పెరిగిపోయాయి. దక్షిణాదిలోనే ఇలా చాలామంది అగ్ర నటులకి అభిమాన సంఘాలు ఉండటం, వాళ్ళు తమ నటుడి గురించి సామాజిక మాధ్యమంలో మాట్లాడటం జరుగుతూ ఉంటుంది. ఇలా పారితోషికాలు విషయంలో తమిళ సూపర్ స్టార్స్ రజనీకాంత్, విజయ్ అభిమానుల మధ్య సామాజిక మాధ్యమంలో విపరీతంగా వాగ్యుద్ధం జరుగుతోంది. తెలుగు నటుడు ప్రభాస్ పారితోషికంగా రూ.150 కోట్లు తీసుకుంటూ దక్షిణాదిలో ఎక్కువ పారితోషికం తీసుకున్న నటుడిగా ఉండేవారు అనేవారు. అలాగే తమిళ సూపర్ స్టార్ విజయ్ కు 'వారసుడు' సినిమాకి గాను రూ.120 కోట్లు ఇచ్చారనే ప్రచారం అప్పట్లో జరిగింది. అయితే ఇప్పుడు తాజాగా విజయ్ పారితోషికం ఒక్కసారిగా పెరిగిపోయింది అని, తాను చెయ్యబోయే ఆఖరి సినిమాకి అతని పారితోషికం రూ. 250 కోట్ల వరకు ఉందని విజయ్ అభిమానులు చెపుతున్నారు. సినిమాలు మానేసి రాజకీయాల్లో పూర్తిగా కేటాయించడానికి విజయ్ చేయబోయే ఆఖరి సినిమాకు రూ. 250 కోట్ల పారితోషికం అని అభిమానులు చెపుతున్నా, ఈ సినిమాపై ఇంకా ఎటువంటి అధికారిక ప్రకటన వెలువడలేదు

## డేట్లు ఖాళీ లేవంటున్న రష్మిక



కన్నడ సోయగం రష్మిక మందన్న తారాపథంలో దూసుకుపోతున్నది. తెలుగు, హిందీ, తమిళ భాషల్లో వరుసగా భారీ సినిమాలతో బిజీబిజీగా మారింది. మరో ఏడాది పాటు ఈ అమ్మడి డేట్స్ ఖాళీ లేవు అంటున్నారు. ప్రస్తుతం రష్మిక చేతిలో ఆరు సినిమాలున్నాయి. వీటి షూటింగ్స్ మొత్తం పూర్తి కావడానికి ఏడాదికిపైగా సమయం పడుతుందంటున్నారు. దాంతో ఈ భామ డేట్స్ కావాలంటే మరో ఏడాది పాటు ఆగాల్సిందే.

Owner, Editor, Printed & Published : Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District -500098. Telangana. Printed at S.A Printers,D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District -500098, Telangana, RNI NO : TELTEL/2023/86487 Cell: 8125972476. website : quicktodaynews.com .com, e-mail : quicktodaynews@gmail.com